

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21 మార్చి 2025 14 పేజీలు


# అభివృద్ధికి నోచుకోని స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి



సూర్య, ఇల్లందకుంట

- వేలాలకు ముందే ఇక్కడ వెలసిన దేవుడు
- స్వామి వారి పాదముద్రలతో కూడిన ఆనవాళ్లు
- ఇక్కడి నుండే వేలాలకు వెళ్లినట్టు పూర్వీకుల వాదన
- ప్రతి సంవత్సరం ఉగాది పండుగ ముందు ఆదివారము కొనసాగుతున్న జాతర
- జాతర నాడు స్వామివారికి పెద్దపట్నం-కళ్యాణ మహోత్సవం-అగ్నిగుండాలు
- ఈనెల 23న కొనసాగనున్న జాతర
- జాతర నాడు స్వామివారికి పట్నాలు బోనాలు సమర్పిస్తున్న భక్తులు
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలోనే జాతర ఏర్పాట్లు
- ఈ దేవాలయానికి వెళ్లడానికి దారి సరిగా లేక ఇబ్బంది పడుతున్న భక్తులు
- ఈ గుడిని ఎండోమెంట్లో చేర్చుకోవాలని భక్తుల డిమాండ్

2లో

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

- జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలు
- 12,540 విద్యార్థులు
- సీసీ కెమెరాలతో నిఘా -
144 సెక్షన్ అమలు



**సూర్య, హుజూరాబాద్:**
2024-2025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి వార్షిక పరీక్షలు జిల్లాలో ఈనెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. జిల్లా (మిగతా 2లో)



### ఒర్రెలను మళ్లించి యదేచ్ఛగా

# అక్రమ నిర్మాణాలు

## - పట్టించుకోని అధికారులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
అక్రమార్కులు ధనార్జన కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. చెరువులు, కుంటలు శిఖం భూములను ఆక్రమించి అడ్డదారిలో పర్మిషన్లు తెచ్చుకుని నిర్మాణాలు చేపడుతున్న సంఘటనలు జిల్లాలో పరిపాటిగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివార్లలోని 20 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి పట్టా చేసుకున్నట్టు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు విచారణ జరిపి అట్టి భూమిని స్వాదీనం చేసుకు న్నారు. అయితే విఐపిలు చేసిన ఫిర్యాదులనే పట్టించుకు ంటున్న అధికారులు సామాన్యుల ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒర్రెలను సమీపంలోని మరొకరి భూమిలోకి మళ్లించి అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నారని బాధితులు అధికారులకు చేసిన ఫిర్యాదుపై అధికారుల నుండి ఎలాంటి చలనం లేకపోగా అక్రమ నిర్మాణం యాదావిడిగా కొనసాగడం పలు అనుమానాలకు తావిస్తుంది. అయితే అధికారుల అలసత్వం వల్ల గత కొంత కాలంగా జగిత్యాల పట్టణంలో యదేచ్ఛగా అనేక అక్రమ నిర్మాణాలు (మిగతా 2లో)



### కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

## - కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**
కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన (మిగతా 2లో)




# అభివృద్ధికి నోచుకోని స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని రాచపల్లి–మల్లన్నపల్లి గ్రామాలలో కొలువైన స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవాలయం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంలా కీర్తించ బడుతుంది. గట్టు దేవుడు అంటేనే వరాలు కురిపించే స్వచ్ఛమైన దేవుడు. స్వయంగా స్వామి వారు పాదం మోపి వెలసిన ప్రాంతంగా చారిత్రక ఆనవాళ్లు కలిగిన ప్రదేశం. అలాంటి ఈ ప్రదేశం అభివృద్ధికి నోచుకోక అరకొర సౌకర్యాలతో సరైన దారి లేక కేవలము నామమాత్ర కమిటీ సభ్యుల నిర్వహణలో దాతల సహాయంతో నడుస్తుంది.

**ఆలయ చరిత్ర :**

గట్టు మల్లిఖార్జున స్వామి కోమటపల్లి గోవర్ధనగిరి నుండి బయలుదేరి ఇక్కడ పాదం మోపి వెలిసినట్లు బండ నేరిసిన ఆనవాళ్లను స్వామివారి పాదుకలను చూడవచ్చు. ఇక్కడే కొలువైన స్వామి వారు స్నానానికి బయలుదేరి వేలాల పక్కన ఉన్న గోదావరిలో స్నానమాచరించి సదుపాయాలు ఉండడంతో అక్కడే గుట్టపై వెలిసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. స్వామివారే స్వయంగా ఇక్కడ వెలిశాడు కాబట్టి స్వయంభు గట్టు మల్లిఖార్జున స్వామిగా కీర్తింపబడుచున్నారు.

**జాతర నాటి విశేషాలు**

ప్రతి సంవత్సరం ఉగాది పండుగ ముందు ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర నిర్వహించ బడుతుంది. శుక్రవారం ఉత్సవ విగ్రహాలకు కాళేశ్వరంలో గంగ స్నానం గావించి, శనివారం స్వామివార్లను రాచపల్లి మల్లన్నపల్లి మీదుగా ఊరేగింపుతో ఆలయ ప్రాంగణానికి తీసుకువస్తారు. తదనంతరం స్వామి వారికి మైలపోలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం స్వామివార్లకు రుద్రాభిషేకం గావించి అలంకరణ అనంతరం ప్రధాన ఒగ్గు పూజారులు మద్దూరి వంశస్థులు పెద్ద పట్నం వేసి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపిస్తారు. సాయంత్ర సమయంలో అగ్నిగుండ కార్యక్రమాన్ని జరిపించడంతో తంతు ముగుస్తుంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు మొదటగా స్వామివారికి చిన్న పట్నం బోనాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకుంటారు. ఆలయ పూజారులుగా భాషవేణ వంశస్థులు వ్యవహరిస్తూ దర్శనానికి వచ్చే భక్తుల కోరిక మేరకు స్వామివారికి పూజా కార్యక్రమాలను జరిపించి తీర్థప్రసాదాలను అందజేస్తారు.

**ఆలయానికి సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న భక్తులు**

స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దర్శనానికి వెళ్లే భక్తులు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. కమిటీ సభ్యులు గ్రామస్తులు చెప్పిన ప్రకారం ఆలయానికి నాగంపేట రోడ్డు మార్గంలో మజీద్ పక్కన ఈదుల మీదుగా మువ్వారం గుట్ట వరకు పాత నక్ష ప్రకారం ఒక గొలుసు పెట్టు (33 ఫీట్) దారి ఉందని, కానీ దానిని కొందరు కబ్జా చేశారని ఆరోపణలు చేస్తున్నారు. వారి కబంధహస్తాల నుంచి ఆలయ కమిటీ చొరవ తీసుకుని, బంధ విముక్తి గావించి స్వామి వారి గుడి వద్దకు పాత నక్ష ఆధారంగా సర్వే జరిపించి సీసీ రోడ్డును ఏర్పాటు చేయవలసిందిగా భక్తులు కోరుకుంటున్నారు.

**ఆలయ కమిటీ ఏమి చేస్తున్నట్లు??**

శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామికి అప్పటి దొరలైన కట్టంగూరి వంశస్థులు కట్టంగూరి తిరుమలరెడ్డి–వెంకటరెడ్డి సోదరులు దయాగుణంతో చెరి 15 గుంటల భూమి మొత్తం 30 గుంటలను స్వామివారికి ఇచ్చారని, అయితే ఆ భూమిని కొందరు తప్పుగా తమ పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారని ఆరోపణలు ఉన్న, వారి నుండి స్వామివారికి చెందాల్సిన 30 గుంటల భూమిని సర్వే జరిపించి స్వామి వారి పేరున చేయించాల్సిన బాధ్యత ఆలయ కమిటీ భుజాల మీద ఉందని, వారు ముందు పడి స్వామి భూమిని స్వామి పేరున చేయించాల్సిందిగా భక్తులు కోరుకుంటున్నారు.

**జాతర ఏర్పాట్లపై ఆలయ కమిటీ చెప్పే వాటిలో నిజమెంత??**

శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామికి ప్రతి సంవత్సరం ఉగాది ముందు ఆదివారం నిర్వహించే జాతరకు గంగపట్నం మొదలుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, పెద్దపట్నం, అన్నదాన ప్రసాదం వరకు అందరూ దాతలే. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల నుండి పట్నానికి ఆలయ అభివృద్ధికి కొంత నిర్దిష్ట రుసుమును వసూలు చేస్తూ ఆ వివరాలను, హుండీ ద్వారా వచ్చేటువంటి ఆదాయాన్ని బహిర్గతం చేయకపోవడం కొంత విమర్శలకు దారి తీస్తుంది. ఆలయ కమిటీ వారు చిత్తశుద్ధితో ఒక లక్ష్యసాధనతో తమ సొంత డబ్బులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ జాతర సమయంలో వచ్చే ఆదాయాన్ని భక్తుల సమక్షంలో లెక్కించి వివరాలను బహిర్గతం చేయకపోవడం పట్ల కొందరు అనుమానాలను నివృత్తి చేస్తున్నారు. వారి అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత కూడా ఆలయ కమిటీ వారిదే?? అలాగే స్వయంభు శ్రీ గట్టు మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని ఎండోమెంట్లో చేర్పించి, స్వామివారికి నిత్యం ధూప దీప నైవేద్యాలతో పూజలు అందుకునేలా చేసి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని భక్తులు కోరుకుంటున్నారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

*(మొదటి పేజీ తరువాయి)*

మొత్తంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కలిపి మొత్తం విద్యార్థులు 12,540 మంది కాగా వీరు పరీక్ష రాయడానికి గాను జిల్లాలో 73 పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. 12,516 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 24 మంది ప్రైవేటు విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. పరీక్షలను ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో నిఘా 144వ సెక్షన్ విధించి పరీక్షలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తున్నారు. జిల్లాలో నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకుగాను ప్రతి సెంటర్లో ఒక సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు ఇంతే కాకుండా జిల్లాలో నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు. మొత్తం 73 పరీక్ష కేంద్రాల్లో 694 మంది ఇన్విజిలేటర్లను ప్రతి సెంటర్కు డిపార్టెంటల్ ఆఫీసర్ చీఫ్ సూపరిండెంట్ లతోపాటు ఒక క్లర్క్ ఉంటారు. ఈసారి పరీక్ష కేంద్రాల లలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు గాను విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ షీట్ 24 పేజీలతో ఉన్నది స్తున్నారు. దీనివల్ల ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉంటుంది ఇంతే కాకుండా 24 పేజీల లో ప్రతి పేజీపై ఒక నెంబర్ ఉంటుంది దీనివల్ల ఏ పేపర్ ఎవరు తీసుకున్న ఎక్కడికి వెళ్లినా సులభంగా మాల్ ప్రాక్టీస్ను గుర్తించవచ్చని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగా రావాల్సిందని సూచిస్తున్నారు. పరీక్ష సమయాని కంటే ఐదు నిమిషాల వరకు అనుమతి ఇస్తున్నప్పటికీ విద్యార్థులు మాత్రం ముందే పరీక్ష కేంద్రాలకు రావాలని కోరుతున్నారు. ముందే పరీక్ష కేంద్రానికి రావడం వల్ల విద్యార్థుల మానసిక పరిస్థితి పరీక్ష కు అనుకూలంగా ఉంటుందని ఆందోళన చెందడానికి అవకాశం తక్కువ అని వారు సూచిస్తున్నారు. ముందే పరీక్ష కేంద్రానికి రావడం వల్ల తమ పరీక్ష కేంద్రంలోని గది ఎక్కడో చూసుకోవచ్చని మానసికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు. పరీక్ష కేంద్రాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు 94411 30379 హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేశారు.

**విద్యార్థులకు సూచనలు..**

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఈ క్రింది విషయాలు పాటించాలి...

- ప్రతి రోజు రాత్రిపూట 10:00గంటల దాక చదవండి.
- తెల్లవారు ఝామున 4:30 లకు నిద్రలేవండి.
- మనసులో ఆందోళన లేక ప్రశాంతం గా వుండండి.
- ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి.
- ఉదయం 4:30 %శీ% 6:30 వరకూ చదవండి.
- ఒక అరగంట విశ్రాంతి తీసుకోండి.
- అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించండి.
- ఆ తర్వాత పుస్తకంలోని ముఖ్యవిషయాలను (%ముఖ్య జూశీటం%) ఒకసారి మననం చేసుకోండి.
- పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి.
- .ఉదయం 8:00కి దూరం వారు,8:30కి దగ్గర వారు పరీక్షకు బయలుదేరండి.
- 8:50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి.
- ప్రశాంతం గా పరీక్ష హాలు లోకి వెళ్ళండి.
- ఉపాధ్యాయులు (%×అజఱఅస్త్రఱశ్రీశీతీం%) చెప్పే సూచనలు సరిగా వినండి, పాటించండి.
- జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.
- .ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి.
- .బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి.
- తప్పులు,కొట్టివేతలు లేకుండా వ్రాయండి.
- రాసేటప్పుడు,ప్రశ్న నెంబరు,సరిగా రాయండి.
- .జవాబు అవ్వగానే గీత కొట్టండి.
- మరొక ప్రశ్నకు ఉపక్రమించండి.
- ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా వ్రాయండి.
- చివరకు, తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి.
- గుర్తు రాకపోతే తలని ఎడమ వైపు త్రిప్పి ఆలోచించండి.
- చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.
- తప్పులు,ప్రశ్న నెంబర్లు సరి చూడండి.
- బిట్ పేపర్ ఇవ్వగానే దారం తో కట్టండి.
- చక్కని విజయాన్ని అందుకుని మీ అమ్మ,నాన్నను,మీ టీచర్స్ ని సంతోష పెట్టాలి.

# ఒర్రెలను మళ్లించి యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

*(మొదటి పేజీ తరువాయి)*

కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు నోటీసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. జగిత్యాల పట్టణ శివారులోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ శివారు తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈ భూములు ఉండగా వీటికి మంచి డిమాండ్ ఉందని రియల్ ఎస్టేట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో తమకు అనుకూలంగా ఇళ్లు నిర్మించుకునే ఆలోచనతో ఒర్రెను పక్క భూమిలోకి మళ్లించి దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుండి ఆందోళన వ్యక్తం అవుతోంది. శివారులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అక్కడి స్థల యజమానులు అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు చేపడతామని పేర్కొంటున్నప్పటికీ అధికారులు ముఖం చాటేయడంతో అక్రమ నిర్మాణాలు దర్జాగా సాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో యజమానులు స్థానికంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ అధికారులు వినతి పత్రాలు స్వీకరించి మిన్నకుండిపోయారు తప్ప తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిమ్మాపూర్ శివారులోని అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

*(మొదటి పేజీ తరువాయి)*

ఉత్తర్వులు గురువారం నాడు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగరంలోని 14వ డివిజన్లో నివాస ముంటున్న హోంగార్డ్ మొగిలి అంజయ్య ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా అతని కుటుంబానికి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం 14వ డివిజన్లోని హోంగార్డు మొగిలి అంజయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డు అంజ య్య మృతి చెందడం బాధాకరమన్నారు. హోంగార్డు కుటుంబానికి కాంగ్రె స్ పార్టీ అండగా ఉంటుందన్నారు .ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం కుటుంబ సభ్యులను మరింత ఇబ్బందుల్లో పడవేయడమేనని మనోధైర్యం కోల్పోకుండా పరిస్థితులను అధిగమించాలని అన్నారు. అజీమ్ తో పాటు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సిటీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాఫర్, రూరల్ మండలం కొత్తపల్లి వైస్ ప్రెసిడెంట్ ఉల్లందుల అనిల్, నాగరాజు, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 21 మార్చి 2025




### యాసంగి సీజన్‌లో
# ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ - 2 లక్షల 50 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్‌లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత, వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లుల కు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులపైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవస రమైన కొనుగోలు కేంద్రాల తుది జాబి తా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.



హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమపద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్‌లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు, టార్ఫాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారు

### - బిఅర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న

**సూర్య తంగళ్లపల్లి**



ప్రజల ఆశలను వమ్ము చేసిన రాష్ట్ర బడ్జెట్ అని,6 గ్యారంటీలను అమలును గాలికి వది లేశారని తంగళ్ళపల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షుడు గజాభింకార్ రాజన్న అన్నారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి అర్ ఎస్ పార్టీ నూతన డైరీని ఆవిష్కరించారు.అనంతరం మండలాద్యక్షుడు రాజన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సామాన్యుల ప్రజల ఆశలు గల్లంతు చేశారన్నారు. 6 గ్యారంటీల అమలు ఊసులేదని వాటిని గాలికి వదిలేసారని ఆరోపిం చారు. ఇప్పటికే రైతు భరోసాను తగ్గించి, ఎకరానికి 12,000 ఇస్తామని చెప్పారన్నారు. రైతు బీమా చూసే లేదన్నారు. సిరిసిల్లకు ఇంటి గ్రేటెడ్ స్కూలు ఎందుకు మంజూరు చేయించ లేకపోయారని, మంజూరు చేసిన వాటికి బడ్జెట్ కూడా అరకొర నిధులే వెచ్చించారన్నారు. దీనిపై ఇక్కడి కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి, విప్ అది శ్రీనివాస్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని, ఇప్పటి కైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీక రణకు బి అర్ ఎస్ సంపూర్ణ మద్దతు తెలి పిందన్నారు బి సి రిజర్వేషన్‌లను అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఇప్పటికే ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, నిధులు లేక పాలక వర్గాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ మహిళలకు బడ్జెట్లో తీవ్ర నిరాశ కల్పించాలన్నారు. ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకానికి ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని, పింఛన్లు పెంచలేదని, తులం బంగారం లేదని, మహిళలకు 2500 భృతి ఉత్తదేనని నిరూపించారన్నారు.ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయంలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, చెరువులను కుంటలను నిండుకుండల నింపారన్నారు. ప్రస్తుతం సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి రైతులు హరి గోసపడుతు న్నారన్నారు. మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ బడ్జెట్ అంకెల గారేడు తప్ప ప్రజ లకు ఒరిగిందేమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలేక, మోసం చేసిందన్నారు. ఈ సమావేశంలో పడిగెల రాజు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య,బండి జగన్, ఫ్యాక్స్ మాజీ చైర్మన్ ఉమ్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోడం సంధ్యారాణి, అబ్బాడీ అనిల్ కుమార్ రెడ్డి,నవీన్ రెడ్డి, గుండు ప్రేమ్ కుమార్,అవధూత మహేందర్,కృష్ణ, మిట్ట పల్లి జవహర్ రెడ్డి, శ్రీకాంత్, కుర్మ రాజయ్య, మళ్ళారపు నరేష్, అమర్ రావు,అనిల్,క్యారం జగత్, దేవయ్య, వెంకట రంగం,బానూమూర్తి ఉన్నారు.

## వీధి శునకాలకు వింత రోగాలు

### - చూస్తేనే భయం వేస్తోంది

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణంలో శనకాలు అంతుచిక్కని వ్యాధి బారిన పడ్డాయి.వాటి చర్మం మొత్తం ఊడిపోయి బూడిద రంగులోకి మారుతున్నాయి. ఊళ్లో చాలా రోజులుగా కుక్కల శరీరం మీద ఉన్న బొచ్చు రాలిపోతుంది. రాలిపోయిన చోట పురుగులు ఉంటున్నాయి.ఆ కుక్కలను చూస్తేనే భయంకి గురుతున్న ప్రజలు. అవి వస్తున్నాయి అంటేనే దూరంగా వెళ్ళిపోతున్నారు. పిల్లలు, ముసలోళ్ళు మీద దాడి చేస్తే ఏమన్నా అవుతుం దేమోనని ఆందోళనగా ఉంది.ఈ కుక్కలకు ఎవరు ట్రీట్మెంట్ చేస్తలేరు. కనీసం ఊరి ఆవల విడిచి పెడితే నన్న బాగుండు అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.



## బిజెపి కిసాన్ మోర్చా మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చింతకుంట సాగర్ ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీ నియామకం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా మూడపెల్లి ముకేష్, ఉపాధ్యక్షులుగా బోరగాయ తిరుపతి,బంబోతుల ప్రశాంత్, కార్యదర్శులుగా నీరటి శేఖర్, పగిడే మల్లేశం,లంబ రాకేస్ తోట శంకర్, కార్యవర్గ సభ్యులుగా ఈగ శ్రీధర్,అట్టేపెల్లి సాయిలను నియామిం చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మార్తా సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ మండల అధ్యక్షుడు మొఖిల విజేందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పెరుక గంగరాజు,మర్రి మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్,నాయకులు చింతకుంట గంగాధర్, చినుముల హన్మయ్య చారి, లింగాల రాజయ్య మట్కాము మల్లేశం, పాటి సుధాకర్, చిర్రం తిరుపతి, పెరుక రంజిత్,బద్దం తిరుమల్ రెడ్డి, బిజెవైయం మండలాధ్యక్షుడు మోతుకుపెల్లి రాజశేఖర్,మెంగాని శ్రీనివాస్, మర్రి రాజు, కుసుంబ లింగ రావు, నాయకులు పాల్గొన్నారు.

## కోనరావుపేట నూతన తహాశీల్దార్‌గా వరలక్ష్మి

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల తహాశీల్దార్‌గా వరలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేముల వాడ ఆర్డివో కార్యాల యం నుండి ఆమె బదిలీపై కోనరావుపేటకి వచ్చారు. గతంలో ఇక్కడ తహాశీల్దార్‌గా పనిచేసిన విజయ్ ప్రకాష్ రావు వేములవాడ కి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నమోనా ఎన్నికలు

**సూర్య బోయినపల్లి**




చందుర్తి మండలం, నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో నమూనా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఎన్నికల్లో పోటీ చేయించి, ఎలక్షన్ నిర్వాహణ కొరకు సిబ్బందిని నియమించారు. తదుపరి ఓటర్ స్లిప్‌లను పంచి విద్యార్థులందరిచే ఓట్లు వేయించి, ఓట్లు లెక్కించి తుది ఫలితాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్. జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనది. దాన్ని నిజాయితీగా నిష్పక్షపాతంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుంది. ఇందుకోసం బాల్య దశలోనే విద్యార్థులకు ఎన్నికల పట్ల మరియు ఓటింగ్ విధానం పై అవగాహన కలిగించడం జరిగింది. తద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. జితేందర్ గారు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఓటు విలువ తెలుసుకొని సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకోవడానికి పాఠశాల దశలో నిర్వహించే నమూనా ఎలక్షన్స్ ఎంతో దోహదపడితాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, కర్ర శ్రీధర్, భానోత్ రాజు, సంపతి రమేష్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికై ప్రభుత్వం కృషిచేస్తుంది

**సూర్య మేడిపల్లి**

మండలంలోని వల్లంపల్లి గ్రామంలో గురువారం రోజు నిర్వహించిన కృతజ్ఞత సభలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బలహీన వర్గాలకు 42శాతం రిజర్వేషన్ చట్ట బద్రత,ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం కావటంపై సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో బీ సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బిల్లు ప్రవేశ పెట్టగా దానిని బలపరిచే అవకాశం మీ బిడ్డగా నాకు వచ్చిందని అన్నారు.రాష్ట్రంలో రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సమయంలో దేశంలో కులగణన జరగాలి అని ఎవరి ఇస్సా ఎంతో తెలాలని నిర్ణయించగా




సుమారు 93వేల మంది ఉద్యోగుల తో రాష్ట్ర వ్యాప్తంగా కులగనన నిర్వహించి బీసి జనాభా 56.37శాతం ఉందని కామారెడ్డిలో చెప్పిన విధంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించటం జరిగిందని అన్నారు.మూడు దశాబ్దాల పోరాటాల ఫలితంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు అను గుణంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయటం జరుగుతుందని అన్నారు.మాదిగ మాదిగ ఉపకులాలకోసం ఈ వర్గీకరణ ఉపయోగపడు తుందని అన్నారు.రాజీవ్ యువకిరణాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం అని అన్నారు.మేడిపల్లి మండల చిరకాల కోరిక జూనియర్ కళాశాల మంజూరు చేయటం జరిగిందని అన్నారు.కొద్దిరోజులలో మండలాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసుకోవటం జరుగు తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి బీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌లు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజి రెడ్డి,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,జనరల్ సెక్రటరీ ధనుశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ కుందారపు జలంధర్, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ సమతా నవీన్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు**

**సూర్య సారంగపూర్**

వేసవి కాలంలో వరి పంటలు ఎండిపోయిన రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు లకు బేషరతుగా నష్టపరిహారం చెల్లించాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన






రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకా లంలో రైతుల రైతుల నుండి తెలంగాణ ప్రభు త్వం కొనుగోలు చేసిన సన్న రకాలకు నేటికీ 500 రూపాయల బోనస్ డబ్బులు రైతుల ఖాతా లో జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికీ అర్హులైన రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని అన్నారు. అలాగే రైతు భరోసా నిధులు అర్హులైన రైతులందరికీ వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండల తహసిల్దార్ జమీర్ కు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, సారంగాపూర్ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సాగిసత్యం రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారి గంగాధర్, అత్తినేని నరేష్, భాస్కర్ నాయక్, సుమన్ నాయక్, మాజీ సర్పంచ్ గుర్రం స్వామి,వోడ్నాల జగన్, అంజి, కోలపాక స్వామి, జలంధర్, నోముల రాజేశ్వర్ రెడ్డి, ఏలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, ప్రభుత్వ విప్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం

**సూర్య-కథలాపూర్**

మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం మండల మాదిగ సంఘం అధ్యక్షుడు కలిగోట రాజం ఆద్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశం లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెడతామని అన్న మాటను నిలబెట్టుకున్నాడని అన్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ 30 సంవత్సర



సుదీర్ఘ కాలంగా చేసిన పోరాట పటిమనే ఈ వర్గీకరణ విజయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆమోదం తెలిపి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం మాదిగ జాతి, దాని ఉప కులాల వారికి న్యాయం జరిగిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు కు ఆమోదం పొందేందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మండల మాదిగ సంఘ నాయకులు తెడ్డు ప్రశాంత్, శనిగారపు గణేష్, నల్ల గంగారెడ్డి, తెడ్డు అంజయ్య, నల్ల నర్సయ్య, నల్ల నరేందర్, కశవత్తుల లక్ష్మి రాజం, ప్రభాకర్, ఆన్నారపు రాజం, రాయికంటి లక్ష్మి నర్సయ్య, వినోద్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య

**సూర్య పెగడపల్లి**

అనారోగ్యం మానసిక ఒత్తిడి భరించలేక మద్యానికి బానిసైన వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు రాజయ్య తన కుటుంబంతో కలిసి కరీంనగర్ లో నివసిస్తుండగా, రాజయ్యకు అనారోగ్యం, మానసిక ఒత్తిడి వల్ల మద్యంకు బానిసై, బుధవారం రెండు గంటలకు తన సొంత గ్రామమైనటువంటి పెగడపల్లికి వచ్చి ఇంట్లో ఎవరూలేని సమయంలో అనారోగ్య సమస్యలు



భరించలేక రాత్రి గొడ్డలితో తల భాగంలో కొట్టుకొని, ఇంట్లో ఉన్నటువంటి తాడుతో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించి కుటుంబ సభ్యుల సమాచారం అందించారు. మృతుని కుమారుడు ఘటన స్థలానికి చేరుకొని, తన తండ్రి రక్తపు మరకలతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు.

## మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్న ప్లాట్ ఫారంను పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం జగిత్యాల చల్గల్ మార్కెట్ యార్డులో 1 కోటి 70 లక్షలతో నిర్మిస్తున్న ఫ్లాట్ ఫారంను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురు వారం పరిశీలించారు. పనులు నాణ్యతగా జరిగేలా



చూడాలని,మామిడి మార్కెట్ సీజన్ వస్తున్న సందర్భంగా మార్కెట్‌లో రైతులకు,వ్యాపారులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు,జగిత్యాల మండల, పట్టణ నాయకులు, అధికారులు,రైతులు, తదిత రులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి లక్ష్యం

**- బిజెపి నియోజక వర్గ కన్వీనర్ సత్తయ్య**

**సూర్య-కథలాపూర్**

ఒకే దేశం ఒకే ఎన్నిక అదే బిజెపి పార్టీ లక్ష్యమని నియో జక వర్గ కన్వీ



నర్ మార్త సత్తయ్య అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి ఆద్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా నిర్వాహన వ్యయభారం తగ్గి, పరిపాలన సామర్థ్యం పెరుగుతుందని, దాని ద్వారా దేశం పురోగతి సాధించేందుకు అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావ్, బద్రి సత్యం ఈ కార్యక్రమ కో-కన్వీనర్లు కాసోజీ ప్రతాప్, మామిడ పెల్లి ప్రవీణ్, కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి, సునీల్, మహేష్, వీరేందేర్, గడ్డం జీవన్ రెడ్డి, శ్రీహరి, శ్రీకర్, శివ, గంగమల్లయ్య, రాజేష్, గంగారెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలోని మంచి నీళ్ళ బావి వద్ద చత్రపతి శివాజీ యువసేన, గోగికార్ రాజు, మహేందర్ ఆధ్వర్యంలో గోగికార్ రాములు, గుడికే శంకర్ గార్ల జ్ఞాపకార్థం




ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,ఆడువాల లక్ష్మణ్, సిపెల్లి రవీందర్, మాజీ కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్, పద్మావతి పవన్, గోగికార్ సుధాకర్,చేట్పల్లి సుధాకర్, జగిత్యాల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన జడ్పీ మాజీ చైర్ పర్సన్

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని అల్లీపూర్, ద్యావన్‌పల్లి, చింతలూర్ గ్రామా లలో పలు ఆత్మీయ కుటుంబ సభ్యులను జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేష్, మండల & పట్టణ కోఆర్డినేటర్



తురగ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు, పాక్స్ చైర్మన్ రాజలింగం యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్లు ఎలుగందుల ఉద యశ్రీ, మారం పెల్లి రాణి సాయికుమార్, మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, సమన్వయ సమితి సభ్యులు కంటే గంగారాం, నాయకులు మోర వెంకటేశర్లు,పడాల సత్యం, అత్తినేని సాయిరేడ్డి, జాన గంగాధర్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





## రాజీవ్ యువ వికాస్ పథకం అమలు హర్షనీయం

### -కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర యువ వికాస పథకం అమలు చేయడం హర్షనీయమని కాల్వ శ్రీరాంపూర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ అన్నారు. పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాం పురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఆవరణలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిషాత్మకంగా యువతి, యువకులకు, నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈపథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకం ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మందికి 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారని, ఒక్కో లబ్ధిదారునికి 4లక్షల వరకు రుణం అందుతుందన్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితితో ఈ రుణాలు మంజూరు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ఉద్యోగాలు కల్పిస్తూ, రాజీవ్ యువ వికాసం పేరుతో 6000, కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించిందన్నారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పథకాలను పర్సెంటేజ్ ల కోసమే రూపకల్పన చేసిందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు . నిరుద్యోగ భవిష్యత్తును అంధకారం చేసిందన్నారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ పథకం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి, స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య లకు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడి అశోక్ గౌడ్,మండల యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రానవేన క్రాంతి, తాండ్ర గోవర్ధన్, కొంతం మధు, ఎనగంటి నవీన్, బందెల శ్రీనివాస్, కానిగంటి సాయికుమార్, గుర్రం ప్రశాంత్, రేండ్ల నాగేష్, నోముల కిరణ్, ప్రేమ్ సాగర్, దారంగుల నరేందర్, కోరే రాజు, ఆమిడాల స్వామి, బండి శ్రీధర్, తాండ్ర మల్లయ్య, మోటం రాజశేఖర్, దెబ్బెట రమేష్ ఎండి అజారుద్దీన్, రాజ్ కుమార్, కన్నయ్య, నల్ల కొండిల్ల రాజకుమార్ దితరులు పాల్గొన్నారు.

## రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటాం

### -బేగంపేట బ్యాంకు మా గ్రామంలో ఎందుకు...!

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం రత్నాపూర్ లోని యూనియన్(ఆంధ్రా బ్యాంకు) బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావులు అన్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకుల, గ్రామస్థులతో సంతకాల సేకరించి, గురువారం కరీంనగర్ లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో డీజీఎం కు వినతి పత్రాన్ని అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుమారు గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్రాబ్యాంక్ ను గ్రామంలో ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగుల కోసం మరియు స్థానిక నాలుగు గ్రామాల కోసం ఈ బ్యాంకును అప్పట్లో ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకు తదనంతరం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ లోని సింగరేణి సి-2 క్వార్టర్ల లోకి తరలించి 30 సంవత్సరాలు దాటింది. గత 10 సంవత్సరాల క్రితం ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి ప్రతిపాదనలు తయారు కాగా అప్పట్లో గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. ప్రస్థుతం మా గ్రామంలో బేగంపేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్, మా రత్నాపూర్ గ్రామ యూనియన్ బ్యాంకులు ఉన్నాయి. ఇప్పటికే రత్నాపూర్ బ్యాంకులో ఎటిఎం మిషన్ ను తోలగించారు. త్వరలో ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. మా రత్నాపూర్ గ్రామంలో ఉన్న బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించి, బేగంపేట గ్రామంలో ఉండాల్సిన యూనియన్ బ్యాంకును మా గ్రామంలో ఉంచడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. మా రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే గ్రామస్థులం అడ్డుకుంటామని ఆమె తెలిపారు. సెంటినరీ కాలనీ లో ఎస్.బి.ఐ బ్యాంకును పూర్తిగా మరమ్మత్తులు చేసి సింగరేణి యాజమాన్యం అప్పగించింది. ఇక్కడ రత్నాపూర్ ఆంధ్రాబ్యాంక్ సింగరేణి పరిధిలో ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదనీ తెలిసింది. అవసరమైతే మీ అధికారులు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇక్కడే మరమ్మత్తులు చేయించి బ్యాంకును తరలించవద్దనీ ఆమె కోరారు. మా గ్రామంలో మా బ్యాంకును ఉంచి, బేగంపేట బ్రాంచ్ బ్యాంకును ఆ గ్రామానికి తరలించాలి. అందరికి అనువుగా ఉన్న రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే ఆందోనలు చేపడుతామని ఆమె అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండు.అంజన్న, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు, మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్,పానగంటి వీరేశం,బాద్రాపు కృష్ణ మూర్తి, కెక్కర్ల సమ్మయ్య, సారయ్య,మండలి శంకర్, పానగంటి.ప్రశాంత్, జక్కుల శ్రీనివాస్, బెజ్జల రాజయ్య, కాపర్తి వెంకటేష్, కొండు వేణు, మెడగొండ రవి,ఒర్రె సురేష్,వేముల రాజు, కట్ట సంతోష్, భోగే సతీష్,చింతమ్ కిరణ్,బీమిని రమేష్,ఇండ్ల అవినాష్ తదితరులు సంతకాలు చేశారు

## మురికి కాలువ నిర్మించాలని ఎంపీడీఓ కు వినతిపత్రం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శివరాం నగర్ లో మురికి కాలువ నిర్మాణం లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు గురువారం ఎంపీడీఓ బద్రి శైలజరాణి కి వినతిపత్రం అందించారు. శ్రీరామ్ సాగర్ కాలువ నీరు, గ్రామంలోని ఇళ్ళ నుండి వచ్చే మురికినీరు మురికి కాలువలో చేరి ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి కాలువ కావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలువను నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైలారం శ్రీనివాస్, ఆవుల గురుమూర్తి, మామిడాల సందీప్, సాగర్, పొన్నం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నా మని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, ఉచిత విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పిల్లల స్వయం అభ్యసన కేంద్రం) లో గురువారం భోజన విరామ సమయంలో ఒకటో తరగతి విద్యార్థి రిషి కీర్తన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఈర్ల సమ్మయ్య పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి రిషి కీర్తన్ కు స్వీట్లు తినిపి ంచి, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించి ఆశీర్వదించారు. పాఠశాల పిల్లలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, టీచర్లు అమృత సురేష్ కుమార్, కొనుకటి శ్రీవాణి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల పెంపుపై ఉపాధి కూలీల పాలాభిషేకం

**సూర్య పాలకుర్తి**



రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు ఎస్సీ రిజర్వేషన్ బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ కూలీలతో కలిసి పని ప్రదేశాలలో పాలాభిషేకాల కార్యక్రమాలను చేపట్టారు. బ సంత నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పరిషవేణి శ్రీనివాస్ నేతృత్వంలో పాలాభిషేక కార్యక్రమాలు జరిగాయి. ప్రభుత్వంలో భాగస్వామి అయిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కృషిని కూడా అభినందిస్తూ స్థానిక నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ వర్క్స్ గుర్తింపు కార్మిక సంఘం జాయింట్ సెక్రెటరీ వర్కర్స్ క్లబ్ సెక్రటరీ అయినా పోతుల ప్రసాద్, మండల బీసీ సెల్ సీనియర్ నాయకులు తువ్వ సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలని వకీల్ పల్లి గని నందు గని మేనేజర్ రవి కిరణ్ ఉద్యోగులకు సూచించారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనిలో పని చేస్తూ 2024 సంవత్సరంలో 100 లోపు మస్టర్ చేసి గైర్హాజరు ఉద్యోగులు 45 మందికి, 2025 వ సంవత్సరంలో ఇప్పటి వరకు జీరో హాజర్లు ఉన్న 44 మంది ఉద్యోగులకు వకీల్ పల్లి గని నందు గని మేనేజర్ రవి కిరణ్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఉద్యోగి భార్య, బిడ్డల పోషణను బాధ్యత నెరిగి వారి వారి ఉద్యోగాలను చక్కగా నిర్వర్తించాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులను కలిసి నివృతి చేసుకొని గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. 14 మంది వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఇకపై సక్రమంగా విధులకు హాజరు అవుతామని అంగీకార పత్రంతో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జిఎం కమిటీ సభ్యులు మామిడి మహేందర్, వెల్ఫేర్ విభాగం క్లర్క్ కుమారస్వామి, గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్

**సూర్య గంగాధర**



అన్ని వర్గాల సంక్షేమ మమే కాంగ్రెస్గం ప్రభుత్వం లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్ అన్నారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంతో గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తు ందన్నారు. బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు ఏళ్ళుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రక నిర్ణయం అని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ వర్గాలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ, ఎస్సీ వర్గీకరణను ఆమోదిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, రామిడి రాజిరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, వేముల భాస్కర్, ఎస్సి సెల్ అధ్యక్షులు కొలెపాక స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దూలం వీరేశం, దీకొండ మధు, గరిగంటి కరుణాకర్, ముచ్చె శంకర్, తాళ్ల శ్రీనివాస్, పడాల రాజయ్య, గంగాధర సుదర్శన్, నాగేందర్ రెడ్డి, ఆముదాల రోహిత్ రెడ్డి, పెద్దోళ్ల రాజేశం, రామంచ రాజు, ప్రభాకర్, ఆనంద్, కరీం, దోమకొండ మహేష్, పిట్టల మల్లేశం,నగేష్, ప్రభాకర్, శ్రీనివాస్, కోలాపురం లక్ష్మణ్, కుమారస్వామి,అట్లా రాజిరెడ్డి, కముటం శ్రీనివాస్, రొండ్ల అనిల్,మ్యాక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత చిత్ర పటానికి క్షీరాభిషేకం

**సూర్య,రాయికల్**



సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో రాష్ట్రం లోని బీసీ సంఘాలను ఏకం చేసి అనేక రెండు టేబుల్ నిర్వహించి బీసీ హక్కుల కోసం ప్రశ్నించే గొంతు గా నిలిచినది ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అని జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ బీసీ బిల్లుకై శాసన మండలి లో గళం ఎత్తి,రెండు వేరు వేరు బిల్లులు ప్రవేశపెట్టాలి అని ప్రభుత్వం తో పోరాడి విజయం సాధించిన తెలంగాణ రుద్రమదేవి,చాకలి ఐలమ్మ వీరత్వం గల ధీర వనిత బీసీ బంధు,బహుజన బందు కల్వకుంట్ల కవిత అని ఆమె అన్నారు.ఒకే బిల్లు పెట్టి చేతులు దులుపుకునే ప్రభుత్వ ప్రయత్నాలను ఎండగడుతూ,రెండు బిల్లులు పెట్టాల్సిందే నని డిమాండ్ చేసి,సాధించిన ఘనత కవిత ది అని అన్నారు.బీసీ బిల్లును స్వాగతిస్తున్నాము కానీ రాష్ట్రంలో బీసీలల్లో ఎన్ని కులాల్లో ఎంతమంది ఉన్నారనేది కూడా స్పష్టత ఇవ్వాలని అన్నారు.ముందు నుంచి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను చిన్నచూపు చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్,ఫ్యాక్స్ చైర్మన్ రాజ లింగం, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాణి సాయి, మాజీ ఎంపీటీసీ మోర వెంకటేష్, నాయకులు ప్రశాంత్,పడాల సత్యం,సాయి రెడ్డి,రాజేశం, గంగాధర్,బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

**సూర్య పెగడపల్లి**




మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి బాలిక మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని రాంబద్రుని పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందినటువంటి బాస రాము అనే వ్యక్తి, రంగదాముని పల్లెకు చెందిన ప్రణయ్ అను ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో బాలికను వేధించగా, వేధింపులు తాళలేక మైనర్ బాలిక గత ఐదు రోజుల క్రితం రోజు పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా, ఆస్పత్రి తరలించి చికిత్స చేస్తున్న సమయంలో బుధవారం బాలిక మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతికి కారణమైన బాస రామును అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**సూర్య, వీణవంక**



నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతుండడంతో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు వీణవంకలో మూడు సెంటర్లు ఉన్నాయన్నారు. జెడ్పిహెచ్ఎస్ చల్లూరు లో 85 మంది, జెడ్పిహెచ్ఎస్ వీణవంకలో 123 మంది, జెడ్పిహెచ్ఎస్ ఘన్ముకులలో 103 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రతి సెంటర్ దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆన్నారు. ప్రతి సెంటర్లో త్రాగునీరు, విద్యుత్, సదుపాయము, హెల్త్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ఘనంగా జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ప్రముఖ జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయన కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులు, జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తాజా మాజీ పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు రాయికల్ మండలంలో నుండి మొట్ట మొదట సారిగా వెండి తెరపై వార్తల వాఖ్యతగా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన తెలంగాణా ఆవిర్భావ అభివృద్ధి సమయంలో కూడ విశేష సేవలందించారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీ.శే.రవీందర్ తల్లిదండ్రులు గంగాధర్ సత్తమ్మ,డాక్టర్ మోర సుమన్ రోజా,వైద్యులు శ్రీలత మోర రాం మూర్తి,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,ట్రూత్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు నాగమల్ల శ్రీకర్,గంగాధర సురేష్,సయ్యద్ రసూల్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఎంపి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు జగిత్యాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కడేయ దేవాలయంలో పూజలు నిర్వహించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, వేముల దేవారజం, నారేందులా శ్రీనివాస్, గాధసూ భూమన్న, సిరిపురం గంగారాం, మడపెల్లి వీరన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలయ్య, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, తెనుగు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఆనంద దినోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఆనంద దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు 70 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవిత పరమార్థం ఆనందంగా జీవించడమేనన్నారు.సీనియర్ సిటీజేన్లు నిన్నటి గురించి చింతించడం, రేపటి గురించి ఆలోచించడం మానివేసి నేటిని ఆస్వాదించడమే ఆనందానికి అసలైన మార్గమని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్ల జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం,మెట్ పల్లి కోశాధికారి వి.ప్రభాకర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మహిళా నేతలు రాధ, జలజ,నాయకులు సత్యనారాయణ, దేవేందర్ రావు,నారాయణ,మారుతీ రావు,సామ సత్యమ్ రావు, గడ్డమీది మారుతి తదితరులు పాల్గొన్నారు.

## 24 న అసెంబ్లీ ముట్టడి

**- రైతు ఐక్య వేదిక**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలొ గురువారం జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలొ మాట్లాడుతు రాష్ట్రంలొ రెండు లక్షల రూపాయల రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేశామని అబద్దపు మాటలు మాట్లాడటం బాధాకరం అని అన్నారు. రైతు భరోసా ను పూర్తి స్థాయిలో ఇచ్చామని చెప్పుకోవటం సిగ్గు చేటు అని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఈ సమావేశం లోనే పూర్తి స్థాయిలో అమలు చేయాలి రైతు భరోసా అందని, రెండు లక్షల రుణ మాఫీ రైతులకు అందించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రైతు రుణ మాఫీ రైతు భరోసాను రైతులకు అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నాం తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి ఒక్క రైతలు పార్టీలకు రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఏలేటి నర్సింహ రెడ్డి, చల్ల శ్రీనివాస్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బోర్డుల వితరణ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలకు వెలమల గంగాధర్,చుక్క పెద్దులుల జ్ఞాపకార్థం రెండు గ్రీన్ బోర్డులను గురువారం అందజేశా రు. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం లో దాతలు రామ్, లక్ష్మణ్,రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉమలు పాల్గొన్నారు.

## నూతన జాగృతి మండల సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండల జాగృతి సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఏపీఎం రాజయ్య తెలిపారు. జాగృతి మండల సమాఖ్య అధ్యక్షురాలుగా పోతారం గ్రామానికి చెందిన బొమ్మిడి సమత, ప్రధాన కార్యదర్శిగా పిమ్మట్ల గ్రామానికి చెందిన మామిడి మంగ, కోశాధికారిగా రెచ్చపెల్లి గ్రామానికి చెందిన తంగేళ్ల ప్రవళిక తో పాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏపీఎం రాజయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు మాణిక్ రెడ్డి, వనజ, వెంకటేష్, సిసిలు తిరుపతి, సురేష్ వివిధ గ్రామాల మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జోష్ నింపిన అల్ఫోర్స్ బ్లింక్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్ అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి, ఇతర అతిథులతో కలసి స్థానిక వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైనారు. కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి



చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారించేయాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశలవారిగా నిర్వహించడం చాలా అభినందనీయమని, ప్రోత్సాహకాలను అందించడం చాలా ఆదర్శనీయమని కొనియాడారు. డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయడం చాలా గొప్ప విషయమని మరియు వారికి కావలసినటువంటి వనరులను కల్పించి అద్భుతాలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు గత 35 సం॥లుగా నాణ్యతమైన విద్యనందించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని,మీ సహాయ సహకారాలతో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహింపబడిన వివిధ ప్రతిభ పాటవ పోటీలలో, పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పేరుతో గిరిజన శాఖ రుణాలను ఎత్తివేసే కుట్రా

**- మాజీ వైస్ ఎంపీపీ కొత్తపల్లి భూక్యా తిరుపతి నాయక్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజీవ్ యువ వికసం పేరుతో నూతన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా ప్రారంభించి కానీ గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లో లక్షల మంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు 2019-20 ఆర్థిక సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్క కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి. గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30000 మందికి లబ్ధిదారులకు గుర్తించి శాంక్షన్ లిస్టుతో పాటు 219 కోట్ల రూపాయలను చెక్కు రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఇస్తామన్న హామీ ఇవ్వడంలో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు ట్రెకార్ తో పాటు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల సైతం ఎంతో మంది లబ్ధిదారులు శాంక్షన్ అయినా లిస్ట్ లబ్ధిదారులు త్రీవ ఆందోళన చెందుతున్నారు. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవ



దానికి త్రీ ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే రుణం తీసుకోక పోయినా శాంక్షన్ అయినట్టు ఒకసారి ఆన్లైన్లో దరఖాస్తులు ఎక్కిన తర్వాత తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోదు రిజెక్ట్ అవుతుంది. దీనితో లక్షలమంది యువత రాజు యువ వికా సం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులు మారే అవకాశం ఉంది. ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ ఇవేకాసం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభిం చి మార్చి 17 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని హడావుడి ప్రారంభించింది దీనికి 6000 కోట్లతో బడ్జెట్ కేటాయిస్తున్నట్టు తెలిపింది గత అనేక సంవత్స రాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో అమలు అవుతున్న విధివిధానాలను రాజీవ్ యువ వికాసం చేర్చింది గతంలో యూనిట్ కాస్ట్ పది లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా. ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్య కల్పించడం అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణమే విడుదల చేయాలి. చెక్కు రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలి రాజీవ్ ఇవికాసం పేరుతో ఆన్లైన్ దరఖాస్తు స్వీకరణ మరో నెల రోజులు పొడిగించాలి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు సిల్వర్ జోన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో ఏనిమిది బంగారు పతకాలు, మూడు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. పి.శ్రేయాన్స్, వి. సమీక్ష,షేక్ హస్నా,పి, సృజన్, ఎస్.హవిస్ శ్రీరామ్,బి. మహాలక్ష్మి ఆర్. గౌతమ్ డి. మణిదీప్ లు బంగారు పతకాలు, ఎన్.రియాన్ తేజ్, ఎ. ఆద్య, పి.సూర్యాన్ష్ లురజత పతకాలు, బి.మణి సాయి,సత్య శౌర్యలు కాంస్య పతకాలు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పతకాలు సాధించిన చిన్నారులను విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సొగాని అభినందిస్తూ విద్యార్థులలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా గణితం పట్ల తార్కిక ఆలోచన, వివేచన శక్తిని అభివృద్ధి పరచడం కోసం పాఠశాలలో ఐఐటి కరికులం తో పాటు, వివిధ రకాల ప్రతిభా పాటవ పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్, ఏ వో తుంగాని సంపత్,గణిత ఉపాధ్యాయులు అనూష్,సౌమిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్ పంపిణీ

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థి బిసవేణి రాజశేఖర్ గౌడ్ ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గత తొమ్మిది సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు వివిధ వస్తువులు అందిస్తున్నానని, దీని వల్ల 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సహంకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,పూర్వ విద్యార్థి కంది అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు చట్ట భద్రత కల్పించాలి

**సూర్య చొప్పదండి**

విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎలక్షన్లలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ బిసి బిల్లు ఆమోదం తెలిపినందుకు సిఎం రేవంత్ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు డీసీసీ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకు న్యాయ పరంగా భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం

**సూర్య తిమ్మాపూర్/కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలో గురువారం ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు ఎంఏ సమద్ ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి మంథని పర్యటనకు వెళ్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు సమద్‌తో పాటు పలువురు నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రికి సమద్ శాలువా కప్పి సత్కరించారు.

## బదిలీపై వెళుతున్న మేనేజర్లకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బదిలీపై వెళుతున్న కరీంనగర్ 2 డిపో మేనేజర్ మల్లయ్య,జగిత్యాల డిపో మేనేజర్ సునీతలను ఆర్టీసీ కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు వారి కార్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ కరీంనగర్ భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

**- మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య గన్నేరువరం**



మార్చి 21న ఒకరోజు దీక్ష చేపట్టనున్నమని,జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి అని గౌడ సంఘాల సామాన్య వేదిక చలో జనగాం సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గౌడుల సంక్షేమానికి బడ్జెట్లో 1000 కోట్లు కేటాయించాలి పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియా నిధు లను వెంటనే విడుదల చేయాలి, ట్యాంకు బండిపై పాపన్న విగ్రహం ఏర్పా టు చేయాలి, కల్లో గీత వృత్తిపై దాడులను అరికట్టాలి, చలో జనగాం కార్యక్రమం గీతా కార్మికులు గౌడ సోదరులు పాల్గొనవలసిందిగా కోరు తున్నాను.శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒకరోజు దీక్ష గౌడ సంఘాల నాయకులు పాల్గొనాలని మనవి చేశారు.

## జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు

**సూర్య వీణవంక**




వీణవంక మండలం పోతి రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమా వేశం ఘనంగా నిర్వహించా రు. విద్యార్థులకు ఈ నెల 21 నుంచి ఎస్.ఎస్.సి బోర్డు పరీక్షలు ఉన్నందున పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో భయాందోళన చెందకుండా ధైర్యంగా రాయడానికి మాన సికంగా దృఢంగా ఉండాలని తెలిపారు. అనంతరం పరీక్ష ప్యాడులను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఆనందంగా వివిధ సాంస్కృతిక పోటీలలో పాల్గొని, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఆర్. నివేదిత, సీనియర్ ఉపాధ్యాయులు సునితా దేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## థాయిలాండ్ రోడ్డు ప్రమాదంలో చెల్పూర్ వాసి మృతి

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల థాయిలాండ్ దేశంలో రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన వుల్ల సృజన్ కుమార్ మృతి చెందారు. జమ్మికుంటలో పెయింట్ షాప్ నిర్వహిస్తున్న సృజన్ ఓ పెయింట్ కంపెనీ వారి ద్వారా థాయిలాండ్ టూర్ కు వెళ్లాడు. కాగా అక్కడ గత నలభై రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కడే చికిత్స పొందుతూ 25 రోజులపాటు కోమాలో ఉండి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. కాగా సృజన్ మృతదేహం గ్రామానికి చేరుతుండడంతో శుక్రవారం అంత్యక్రియలు జరగనున్నాయి. మృతునికి భార్య ఒక కుమార్తె కలదు.

# పారిశ్రామిక ప్రగతిలో ఇంజనీరింగ్ విద్యార్థుల పాత్ర కీలకం

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

దేశ అభ్యున్నతికి, పారిశ్రామిక ప్రగతికి ఇంజనీరింగ్ విద్యార్థుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో " కిట్స్ జెన్ -25 క్రీడా సాంస్కృతిక ఉత్సవను ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నిష్ణాతుల శ్రామికుల సేవ ఎంతో విలువైనదని, దేశమును అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుటకు వీరి సేవలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యముగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకున్నచో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం వహి స్తారని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజనీరింగ్ కళాశాలలను నడపడం ఎంతో ప్రయాసలతో కూడి ఉన్నదని, మౌళిక సదుపా యాలు కల్పించడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడి ఉన్నదని, అందువలన ఇంజనీరింగ్ విద్యార్థులు తమ భవిష్యత్తును ఛాలెంజింగ్ గా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కళాశాలలో సేవా దృక్పథంతో నడుపుతున్నందున యాజమాన్యాన్ని ఆమె అభినందించారు.




ఉద్యోగంలో పని చేస్తున్న ప్రాజెక్టు ఇంజనీర్లకు ఒక ప్రాజెక్టు పట్ల విశేషమైన అవగాహన కలిగి ఉండి ఎటువంటి సమస్యనైనా సులభముగా పరిష్కరిస్తారని అన్నారు. విద్యార్థి దశలో ఉన్న ప్పుడే వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్ర మాలలో పాల్గొనాలని, అదే విధంగా ఎన్.సి.సి, ఎన్ఎస్-ఎస్ వంటి ఆర్గనైజేషన్ లో చేరి దేశ సేవలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయకత్వ లక్షణాలను అలవరచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్ రాజ్యసభ మాజీ సభ్యుడు క్యాప్టెన్ వి. లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తా యని, నేషనల్ క్యాండిడేట్ క్రాప్స్ ఎన్.సి.సి లో పాల్గొని క్రమశిక్షణ కలిగిన దేశ పౌరుడిగా రూపొందాలని అన్నారు. కళాశాల సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశ్యముతో ఈ కళాశాల ప్రారంభించబడినదని వివరించారు. కళాశాల నాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ ను సంపాదించిందని, ఇంతే కాకుండా అటానమస్ స్థాయిని పొందినదని వివరించారు. డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ వివిధ క్రీడా సాంస్కృతిక, సాంకేతిక పోటీలు జరుగుతున్నాయని, పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని వికసింప చేసేందుకు సాంకేతిక ఉత్సవాలు తోడ్పడుతా యని వివరించారు. కళాశాల ట్రెజరర్ వి. ఇంద్రనీల్ మాట్లాడుతూ కళాశాల సాధించిన వివిధ విజయాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఈశ్వరయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. సమిత, మాజీ ఎంపిపి సరోజన, డాక్టర్ శంషిత, డాక్టర్ సునీత, రాజు, అభిరామ్, సింధుజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.

# డబుల్ కాలనీలో నీటి కష్టాలు

## - నెల రోజులనుండి రాని భగీరథ నీళ్లు - ట్యాంకర్ ద్వారా సప్లయ్

## - పదేండ్ల క్రితం నాటి రోజులు మళ్లీ వచ్చాయంటూ కాలనీవాసుల ఆవేదన

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో నీటి కటకట మొదలైంది. పలు పల్లెల్లో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముస్తాబాద్ పతనం లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 156 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి, అర్హులైన పేదలకు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సౌకర్యం కల్పించారు.కాలనీవాసులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించింది. కొన్ని రోజుల నుంచి డబుల్ బెడ్రూం ఇండ్లకు తాగునీటి సరఫరా నిలిచి పోయిందని కాలనీవాసులు తెలి పారు.డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయానికి భగీరథ నీళ్లు అస్తలేవు. నీళ్ల సౌకర్యంలేక నెలకంటే ఎక్కువ రోజులవుతున్నది.పంచాయతీ అధికారులను అడగగా వాళ్లు వేరే మోటరు నుంచి 5 ట్యాంకర్ నింపుకొచ్చి కాలనీలో ఉన్న సంపులో పెడుతున్నరు అని చేపగా ట్యాంకర్లా ద్వారా సోంపులో 2 నుంచి 3 ట్యాంకర్ల నిళ్లు పోస్తున్నారు అని కాలనీవాసులు తెలిపారు.కానీ ఇక్కడ 50 ఇండ్లు కింద ఉండగ మిగిలిన డబుల్ బెడ్ రూం లు పైన ఉండగా సంపు లోని నీరు ఇంటిపైకి ఎక్కాలంటే కష్టంగా ఉన్నది అన్నారు .కింది నుండి బిందెలో నీళ్లు తీసుకొని డబుల్



బెడ్ రూంలోని పైన ఇంటిపైకి ఎక్కాల ంటే కష్టంగా ఉంది అని కొని సార్లు పడిన సంద ర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఇప్పుడైన సంబంధిత అధికారులు స్పందించి ,తమ సమస్యను పరిష్కరించాలి డిమాండ్ చేశారు.

# ఆల్ ది బెస్ట్...



## - నేటి నుండి టెన్త్ ఎగ్జామ్స్.. - పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు...

## - ఐదునిమిషాల వరకు గ్రేస్ పీరియడ్..

## - పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణలో నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గురువారం ప్రారంభమై ఏప్రిల్ 4 న ముగియనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది టెన్త్ విద్యార్థుల కోసం 2650 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరిగే పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లను చేశారు అధికారులు. పెద్దపల్లి జిల్లావ్యాప్తంగా సుమారు 7000 మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న ఇంగ్లీష్, 26న మ్యాథ్స్, మార్చి 28వ తేదీన ఫిజిక్స్, 29వ తేదీన బయాలజీ, ఏప్రిల్ 2వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్-1 లాంగ్వేజ్ పరీక్ష, 4న ఒకేషనల్ కోర్సు పేపర్-2 లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించ నున్నారు. అయితే ఐదు నిమిషాల వరకు గ్రేస్ పీరియడ్ ఉంటుందని 9:35 గంటల వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. అయినప్పటికీ ట్రాఫిక్ ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.పరీక్ష రాసే విద్యార్థులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ పాకెట్స్, అత్యవసర మందులతో పాటు ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా వైద్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.పది పరీక్షల నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనుంది. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా చర్యలు చేపట్టింది.ఎక్కడ కూడా మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ప్రశ్నాపత్రాల తరలింపు కోసం పోలీసులు సైతం భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది.పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్, నెట్ సెంటర్లను మూసివేయాల్సిందిగా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులు, సిబ్బంది మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకురావడానికి నిషేధించారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేశారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

## - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. గురువారం సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు బాధితులకు అందించవలసిన లబ్ధిపై కమిటీ సభ్యులతో చర్చించారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం అట్రాసిటీ కేసులు పెరుగుతున్నాయని ఇట్టి కేసులపై అవగాహన సదస్సులు నిర్వహించి కొంతవరకు కేసులు కట్టడి చేయవచ్చని సూచించారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములను ఇతర కులాలకు చెందిన వారు కబ్జా చేయకుండా చూడాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితంగా పరిష్కరించాలని కోరారు. ప్రతినెలా జరిగే పౌరహక్కుల దినోత్సవం లో సంబంధిత ఆర్డిఓ తహసిల్దార్ ఎస్సైలు మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కే రాజకుమార్, జిల్లా వైద్యాధికారి ప్రమోదు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్గిపెట్టెలో ఇమిడి చీరకు అబ్బురపడిన మిస్ వరల్డ్.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు.అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తానని హామీ ఇచ్చారు.

# తాను మరణించినా నేత్రాలు సజీవం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంశాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు.గురువారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహారిస్తున్నారు.

# జన జాగృతికి మహోన్నత సంకేతం కవిత్వం

**- కొత్త అనిల్ కుమార్, అధ్యక్షులు తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్**

**- అణచివేతతో తలపడిన ధిక్కారం - అసమానత్వాన్ని సహించని చైతన్యం**

**- స్వేచ్ఛ కోసం తెగించిన తిరుగుబాటు**

**- కవిత్వమంటే..నిత్యం కసితో ఉదయించే విప్లవం**



ఏం చేస్తుంది కవిత్వం అంటే ఏదైనా చేయగలనని చరిత్ర ద్వారా మనకు నిరూపించిన అక్షరజ్యోతి కవిత్వం. మనిషి పుట్టి తన భాషను ఏర్పాటు చేసుకున్న తర్వాత భావోద్వేగానికి వివిధ రకాల సాహితీ ప్రక్రియలు తన జాతిని జాగృతి పరచడానికి ఏర్పాటు చేసుకున్నాడు. శ్లోకాలు,గ్రంథాలు, పాటలు,గేయాలు,కథలు, నవలలాగే కవిత్వం కూడా ఒక బలమైన సాధనంలా ప్రజల్లోకి పంపి ప్రజల్ని చైతన్యపరిచి సన్మార్గంలో నడిపించడానికి మనిషికి కవిత్వం అనేది ఎంతో దోహదపడిందనేది సత్యం. యుగయుగాలుగా జరుగుతున్న పరిణామాలకు కవిత్వం ఎంతో దోహదపడింది. ముఖ్యంగా ఒక వ్యక్తి భావోద్వేగాన్ని లేదా ఒక వర్గ జాతి ఆకాంక్షను తెలపడానికి ఒక చిన్న సందేశంలో కవిత్వం పెను మార్పులు తీసుకురావడానికి ఆయుధంగా మారింది. వివిధ వర్గాల,వర్ణాల, ప్రాంతాల, వ్యక్తుల ఆకాంక్షను తెలపడానికి కథ,పాట ఒక ప్రక్రియ అయితే అవి సందేశంగా పంపడానికి పంపిన తరువాత ప్రజల్లోకి వెళ్లడానికి కొంత సమయం పడుతుంది. కానీ కవిత్వం అలా కాదు. రాసి పంపిన తరువాత నిమిషాల వ్యవధిలోనే మనిషి హృదయాం తరాల్లోకి వెళ్లి తనలో చలనాన్ని సృష్టించగల శక్తి కవిత్వానికి ఉంది. ఆ కవిత్వంలో నుంచే పుట్టిన నినాదాలు అనేక ఉద్యమాలకు శంఖారావాల పనిచేసి ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. కథకు పాత్రలు కావాలి కథనం సందర్భం సృష్టించి రాయాలి. మలుపులు ప్రారంభ ముగింపులు ఎన్నో అయితే తప్ప కథ అనేది పొందుపరచబడదు. అలాగే పాట కూడా రాసిన పాటను లయబద్ధంగా పాడే వ్యక్తి ఉండాలి,దానికి సంబంధించిన సంగీత వాయిద్యాలు ఉండాలి.దాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి వివిధ రకాల సాంకేతిక నైపుణ్యం కావాలి. కానీ కవిత్వం అలా కాదు ఏ కాగితం ముక్క మీదనో.. ఏ గోడమీదనో రాస్తే చదువుకున్న మనిషి మనసులో కొంత చలనం కలుగుతుంది. అది సందర్భోచితంగా ధ్వనించడం వలన లేదా చదివిన వారి స్పందనను బట్టి ప్రాచుర్యంలోకి వస్తుంది. అలా ప్రాచుర్యంలోకి వచ్చిన పదాలను వాక్యాలను మనం నినాదాలుగా వాడుకొని ఉద్యమించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.స్వాతంత్ర పోరాటంలో బంకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన వందేమాతర గీతం లోని "వందేమాతరం" అన్న నినాదం కోట్లాది భారతీయుల గుండెల్లో స్వేచ్ఛను నింపి పోరాటయో యోధులుగా తీర్చిదిద్దింది. దేశం కోసం త్యాగం చేయాలన్న సంకల్పాన్ని ధ్వనిస్తూ భగత్ సింగ్ చెప్పిన "ఇంక్విలాబ్ జిందాబాద్" అనే నినాదం యువత రక్తం లో ఉరుకులు తెప్పించింది. తెలంగాణ ఉద్యమ సందర్భంలో దాశరథి కృష్ణమాచార్య రాసిన "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే నినాదం ఏళ్లపాటు తెలంగాణ ప్రజల గుండెల్లో మ్రోగి ప్రత్యేక రాష్ట్రం తేవడానికి ఒక బలమైన నినాదంగా మారింది. వీటితో పాటు "నేను సైతం" అని శ్రీశ్రీ, "సమాజం గొడవనే నా గొడవ" అని కాళోజి నారాయణరావు " రక్తచలన సంగీతం" అంటూ రాసిన సహదేవ్,"వెదురు వనాల గేయం" అని సాహు,"పిడికెడు ఆత్మగౌరవం" కోసం కలేకూరి ప్రసాద్. సమాజ రుగ్మతలను చూసి తనకున్న వ్యాధి కంటే ఎంతో తపించి పోయిన అలిశెట్టి ప్రభాకర్ లాంటి వాళ్ళు అందించిన కవిత్వం ఇప్పటికే కాదు ఎప్పటికైనా చదివితే తెలుస్తుంది కవిత్వం యొక్క శక్తి. ఇంతగా సామాజిక చైతన్యాన్ని కలిగిస్తున్న కవిత్వం వైపు విద్యార్థులు యువకులు రావలసిన అవసరం ఎంతో ఉంది. దాని ద్వారా వారి యొక్క అమూల్యమైన సందేశాన్నిచ్చిన వాళ్ళు అవుతారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు.

## కరీంనగర్ రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. డివిజన్ పరిధి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం



మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల కేంద్రంలో వున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆలువాల సంపత్ ఆధ్వర్యంలో గౌరవ మందకృష్ణమాదిగ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు పోరాటం,చిరకాల లక్ష్యం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవముగా ఆమోదించిన సందర్భంగా ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని మంద కృష్ణ మాదిగ చిత్రం పట్టానికి పాలభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం నర్సయ్య,పారునంది జలపతి, శనివరపు కొమురయ్య, కనకం రాములు,బోయిని సంపత్,అలువాల అనిల్, అలువాలా చందు,టేకు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో రిక్రూట్మెంట్ డ్రైవ్

**సూర్య కరీంనగర్ టౌన్**

జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈనెల 22 వ తేదీన (శనివారం) కాంస్టర్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు డేటా సెంటర్ సేల్స్ అసోసియేట్ పోస్ట్ కొరకు క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు హాజరయ్యే అభ్యర్థులు 2021, 2022, 2023, 2024 ఏదేని డిగ్రీ చదువుతున్న బిఎస్సి , బీకాం, బిబిఏ, బిబియం, బిఏ కోర్సులలో,60% లేదా 6%జ+ూా% లతో ఉత్తీర్ణులైన వారితో పాటు ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న (2025) విద్యార్థులు కూడా అర్హులని పేర్కొన్నారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ కు హాజరయ్యే అభ్యర్థులు పూర్తి సమాచారంతో కూడిన బయోడేటా తో ఈ నెల 22 వ తేదీన ఉదయం 9:30 గంటలకు వివేకానంద డిగ్రీ, పిజి కళాశాల కరీంనగర్ లో సంప్రదించగలరని తెలిపారు. ఇతర సమాచార%శీ% కోసం (97012 74956 ) లేదా (7981782659)ను సంప్రదించగలరు.

## పశుసంవర్ధక శాఖను పాతరేసిన బడ్జెట్

**- జీఎంపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కాల్వ సురేష్**

**సూర్య కరీంనగర్ టౌన్**



రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు స్వయంగా ముఖ్యమంత్రి చూస్తున్న పశుసంవర్ధక శాఖకే కేటాయింపులు తగ్గిస్తే, రాష్ట్రంలో ఉన్న గొర్లకాపర్ల సంక్షేమానికి, జీవాల సంరక్షణ ఏలా సాధ్యమని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ విమర్శించారు. ఈ సందర్భంగా కాల్వ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం 3,04,965 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టగా, ముఖ్యమంత్రి చేతిలో ఉన్న పశు సంవర్థక శాఖకు బడ్జెట్లో కేవలం 1,674 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. ఈ శాఖకు 2023%-%2024లో 2,035కోట్లు కేటాయించగా, గత 2024%-%2025సంవత్సరంలో 65కోట్లు తగ్గించి 1,970 కోట్లు కేటాయించారు.ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రెండో విడుత గొర్రెల పంపిణీ నగదు బదిలీ కోసం, గొర్రెల భీమా, ప్రమాదాల్లో మరణించే గొర్ల కాపరులకు ఎక్స్గ్రేషియో, కాపరులకు పెన్షన్, జీవాలకు షెడ్లు మరియు ఫెడరేషన్కు నిధులు, నూతన పశువైద్యశాలల నిర్మాణం కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య, చొప్పదండి**



మార్చి 23 న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్ లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్లో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో చొప్పదండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ తెలంగాణ ఉద్యమంలో ఎలా కొట్లాడామో అదేవిధంగా ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న పాలనపై రైతుల కోసం ప్రజల పక్షాన నిలబడి ముందుం టున్నామని అన్నారు. ఈనెల 23న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్య క్షుడు లోక రాజేశ్వర్రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జెడ్పిటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య- వినయ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం.

**సూర్య చిగురుమామిడి**




చిగురుమామిడి మండలంలోని చిన్న ములకనూర్ మోడల్ స్కూల్ లో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్,పోస్టర్ మేకింగ్,వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు.ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ ఒక జీవి మరొక జీవి పై ఆధారపడవలసి ఉంటుందని ఆహార సమతుల్యత నియమాన్ని గూర్చి వివరించారు. ఈ వేసవికాలంలో మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అందుకు విద్యార్థులందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు మరియు ఆహార పదార్థాలను పక్షుల కోసం ఉంచవలసిందిగా కోరారు.విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి, పిచ్చుకలకు.పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన నాటకాలు,సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి.వివిధ కాంపిటీషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బహుమతులను అందజేశారు.

## నేడే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం.

**- నిర్వహణ కు ఏర్పాట్లు పూర్తి.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ చిగురుమామిడి పరీక్షా కేంద్రంలో 119మంది విద్యార్థులు,అదేవిధంగా జెడ్పిహెచ్ఎస్ ఇందుర్తి పరీక్షా కేంద్రంలో 137మంది విద్యార్థులు హాజరవుతారని,పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారని,పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి పావని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా పరీక్షలురాయాలని,విద్యార్తులు 9గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారి చిగురుమామిడి వి.పావని తెలిపారు.రెండు సెంటర్ లలో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు సజావుగా నడుచుటకు అందరూ సహకరించాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ.

**- 30 ఏళ్ళ వర్గీకరణ పోరాటానికి దారి చూపిన కాంగ్రెస్. - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం.**
**- పార్లమెంటులో ఆమోదానికి సమన్వయంతో పోరాటం. - 11ఏళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీలేదు.**
**- బీఆర్ఎస్ వాళ్లకు రూ. 2 లక్షలు రుణమాఫీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల పెద్దపల్లి చేకురాయి క్రాస్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈ సందర్భంగా జెండా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు చేసిన పోరాటానికి దారిచూపిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ పేరు ప్రఖ్యాతులు గల 4 గురు న్యాయవాదులను నియమించి 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి బలమైన వాదనలు వినిపించి 6 గురు న్యాయమూర్తులు వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం తీర్పు వచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగిందన్నారు. అందరినీ సమన్వయం చేస్తూ ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండలికి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగం మేరకు రాష్ట్రంలో షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ద్వారా ఎస్సీలను 3 భాగాలుగా విభజించిన 15 శాతం రిజర్వేషన్లు వాటా తేల్చామని అన్నారు.



**95 ఏళ్ళ తర్వాత రాష్ట్రంలో బీసీ కులగణన.**

1930లో బ్రిటీష్ కాలంలో కుల గణన జరిగిందని, 95 ఏళ్ళ తర్వాత తెలంగాణలో బీసీ కులగణన నిర్వహించడం చారిత్రాత్మకమన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబీలో బిల్లు ఆమోదించారని తెలిపారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో చట్టబద్ధత పొందేవరకు పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ పోరాడాలని కోరారు. పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితవు పలికారు. 11 ఏళ్ళ పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీలేదని విమర్శించారు. ఎన్డీయే పాలనలో దేశం ఆర్థికంగా దివాళ తీసిందని, మోడీ అసమర్థ పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాల పేరుతో రైతులను ఢిల్లీ నడి ఒడ్డున కాల్చి చంపిన బీజేపీకి కాంగ్రెస్ పై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 1200 కోట్లు సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తే పెద్దపల్లి నియోజక వర్గ రైతులకు రు.58.62 కోట్లు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించమని తెలిపారు. యువ వికాసం ద్వారా అర్హులైన యువతకు ఉపాధి కోసం సబ్సిడిపై రుణాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలన చేస్తూ అభివృద్ధి, సంక్షేమం సాధిస్తుంటే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కళ్ళు, చెవులు లేని గుడ్డి, చెవిటి వాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రానున్న యాసంగిలో కూడా గింజ కటింగ్ లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించేందుకు నిరంతరం కాల్వల వెంట తిరుగుతున్నామని, పొలాలు ఎండకుండా సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**కార్యకర్తల కృషితో పార్టీకి మనుగడ.**

కార్యకర్తల కృషితోనే పార్టీకి మనుగడ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పునాది అని, యువ వికాసం పథకం ద్వారా అర్హులైన కార్యకర్తలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, మస్రత్, బూశనవేణ సురేష్ గౌడ్, సందనవేన రాజేందర్, బండారి సునీల్, ఆరె సంతోష్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, జాని, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, సుధాకర్ రెడ్డి, నేత్తెట్ల కుమార్, గుజ్జుల కుమార్, ఆరగొండ రాజ్ కుమార్, రవీందర్, పరమేశ్వర్, దాసరి రాజేశం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి అర్హులైన ఎస్సి విద్యార్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షలు స్కాలర్ షిప్ అందిస్తామన్నారు. యుఎస్ఏ, యుకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ విశ్వ విద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చదవాలనుకునే ఎస్సి కులాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అర్హత గల విద్యార్థులు ఈ నెల 20 నుండి మే 19, 2025 వరకు %ఒషఒ్‌.వశ్రీఖఅస్త్రుఖఅఖవజూఖం. ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ 20 లక్షలతో పాటు వీసా, టికెట్ చార్జీలను కూడా అందజేస్తామని వివరించారు. విద్యార్థులు జగిత్యాల జిల్లాకు చెందిన వారై, రూ 5 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగి ఉండాలన్నారు. గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు ఉండాలని, పాస్ పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వ విద్యాలయం అడ్మిషన్ పొంది ఉండాలన్నారు. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమె అవకాశం ఉంటుందని తెలిపారు

## నూతన ఆర్టీసి బస్సు ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ

**సూర్య మల్యాల**



జగిత్యాల నుంచి పెగడ పల్లి వరకు మానాల తక్కలపల్లి మీదిగా వెళ్లే నూతన ఆర్టీసి బస్సును గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే సత్యం ఎమ్మెల్సీ వెంకట్ ప్రయాణికులతో కలిసి మానాల గ్రామం నుంచి తక్కలపల్లి వరకు బస్సులో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి మల్యాల తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగారెడ్డి తొట్ల చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్ ముత్యాల రసింహారెడ్డి ముప్పారపు సాగర్ కోలకాని మారుతి తాళ్ల హరినాథ్ నాగుల పేట సంజీవ్ దిండు ప్రవీణ్ సుల్తాన్ సుదర్శన్ మరాటి లక్ష్మీనారాయణ మరాటి గంగారెడ్డి బి ఎన్ రమణ కటకం వినయ్ దూడం రామాంజనేయులు నక్క అనిల్ ముద్దం శ్రీనివాస్ కొత్తపల్లి బాబు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండిలో సిఎం, మంత్రుల చిత్ర పటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేశారు.అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ల చిత్ర పటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సొమిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్,కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్ మరియు మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్స్,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## అవినీతిపై ప్రశ్నిస్తే దాడుల?

**- మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్**

**సూర్య - మానకొండూర్ :**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అవినీతిపై ప్రశ్నిస్తే దాడులు చేస్తార అని, ప్రతిపక్ష హెూదాలో ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తామని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.మానకొండూర్ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన అనుచరులతో తన పై దాడికి యత్నించాడాన్ని ఖండిస్తున్నామన్నారు. రసమయి భయపడే వ్యక్తి కాదని ప్రజల పక్షాన ప్రశ్నిస్తానన్నారు.తన అనుచరులతో కాకుండా కవ్వంపల్లి సత్యనారాయణ చర్చకు వస్తే నేను సిద్ధమన్నారు.వాస్తవాలను ప్రజలకు వివరిస్తే తనపై దాడులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా కవ్వంపల్లి సత్యనారాయణ దాడులు ఆపి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. సీఎంఆర్ఎఫ్ అవకతవకల్లో ఇల్లంతకుంటకు చెందిన ఇద్దరిని అరెస్టు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఏప్రిల్ 14న తన ఫామ్ హౌస్ ముట్టడి చేయడం కాకుండా దమ్ముంటే తిమ్మాపూర్ లోని బస్టాండ్ ఆవరణలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించేందుకు రావాలని సవాల్ విసిరారు. అనంతరం మానకొండూరు మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు విజ్ఞానాన్ని ప్రసాదించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు.ఆరు మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## అభినందన సభ విజయవంతం చేయాలి

**సూర్య పెగడపల్లి**

ఈనెల 23న నిర్వహించే అభినందన సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కార్యకర్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభలో భారత్ జోడో యాత్రలో కామారెడ్డి డిక్లరేషన్ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ లకు ఎస్సిలకు ఇచ్చిన హామీ మేర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలని, సాహసోపేత నిర్ణయమైన బీసీ లకు 42శాతం ఎస్సి కులాలను మూడు గ్రూప్ లుగా చేస్తూ చట్ట బద్ధత కల్పిస్తూ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా ఈనెల 23 ఆదివారం ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కి , రాజారాంపల్లి లో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో భారీ అభినందన సభ ఏర్పాటు చేశామని, మండలం లోని అన్నివర్గాల ప్రజలు హాజరై అభినందన సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చాట్ల భాస్కర్, మాజీ సింగల్ విండో చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, ఆకుల విష్ణు, బండారి శ్రీనివాస్, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, తడగొండ కుమార్, తడగొండ తిరుపతి, దీకొండ మహేందర్, ధనాల సురేష్, కొత్తూరి విష్ణు, పుల్కాం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో సామూహిక భగవద్గీత పారాయణం

## - ఐదు వేల మందితో విజయోత్సవ సభ - ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీ సీతారామ సేవాసదన్ ల ఆధ్వర్యంలో శివకిరణ్ గార్డెన్స్ లో ఈనెల 23న సామూహిక పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్, నిర్వహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబలో విజయోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో నేటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంత్రపురి లో 665 రోజులపాటు నిరంత రాయంగా భగవద్గీత పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈనెల 23న జరిగే కార్యక్రమంలో 5 వేల మంది భక్తులతో సామూహిక గీతా పారాయణాన్ని నిర్వహిస్తున్నట్లు



వెల్లడించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుగా ఈకార్యక్రమం ప్రపంచ రికార్డును సాధించను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సిఎల్ విజయరాజం తో పాటు పలువురు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులనుదేశించి ఉద్దేశించి ప్రసంగించేందుకు ఎనిమిది మంది స్వామీజీలు ప్రత్యేకంగా మంథని కి వస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8:30 గంటలకు స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం నుంచి శోభయాత్రను నిర్వహించిన అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాలకు చెందిన గీత పారాయణ భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి గౌడ్, పుప్పాల విక్రమ సింహా రావు. కొండమేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి గొప్ప స్థాయికి ఎదగాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి గొప్ప స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025,వన్ నేషన్ వన్ ఎలెక్షన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విభాగంలో గెలుపు ఓటములు సహజం అని అన్నారు.నేడు విద్యార్థులు ముందుకు వచ్చి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ లో పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు. గెలుపు ఓటములు సహజం పాల్గొనడం అతి ప్రదానం అని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, ప్రిన్సిపాల్ అశోక్,నాయకులు గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, చెట్ పల్లి సుధాకర్,శరత్ రావు,రంగు మహేష్,ప్రవీణ్ రావు, క్రాంతి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ..

### - మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య గంభీరావుపేట**

ఎస్సీ వర్గీకరణ కోసం పద్మ శ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్న పోరాట విజయమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్కుటం తిరుపతి మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలో డప్పులతో ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ.. 70 ఏళ్ల అన్యాయానికి 30 ఏళ్ల పోరాటం తోడై మూడు గ్రూపులుగా వర్గీకరణ సాధించడం జరిగిందని అన్నారు. ఈ వర్గీకరణ పోరాటం పూర్తిగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ ఉపాధ్యక్షుడు ఇరిగి సందీప్ మైపాల్ గుండెల్లి కళ్యాణ్ ఇరిగి పర్శరాములు తిరుపతి భూపతి ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత పై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందు గా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసీపీ-3 మరియు వకీల్ పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పనితీరు, విడిభాగాలు, పని స్థలాలు తదితర విషయాలు చర్చించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, రాబోయే పది రోజులు అప్రమత్తతతో వార్షిక లక్ష్యాలు సాధించాలని జిఎం బండి వెంకటయ్య ఏరియా అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే రవాణాను వేగవంతం చేయాలని అత్యధిక రేకులు రవాణా చేయాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఎస్ఓటు జీఎం ఎం.రాముడు, ఏజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) %ఒ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, డీజీఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఓసిపి3 మేనేజర్ భారత్ కుమార్, వకీల్ పల్లి గని మేనేజర్ రవికిరణ్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఎస్ఇ పవర్ సిస్టమ్ నర్సింహులు, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఓసీపీ-3 రక్షణ అధికారి పాపయ్య, ఓసీపీ-3 సంక్షేమాధికారి అజీజ్, అన్ని విభాగాల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం, మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మార్చి 21 నుండి ఏప్రియల్ 04 వరకు జరుగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు మండల విద్యాశాఖాధికారి నరేంద్ర చారి తెలిపారు. త్రాగు నీటి వసతి, పరీక్ష నిర్వాహణ సిబ్బంది, వైద్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి నట్లు ఆయన తెలిపారు.

## 11 వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్షలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**




మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 11 రోజులకు చేరుకున్నట్లు జేఏసి కన్వీనర్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ వంతడుపుల సంపత్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యత తీసుకొని విగ్రహాలు ఆవిష్కరణ కృషి చేయాలని డిమాండ్ చేసినారు.స్పష్టమైన హామీ వచ్చేవరకు దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. మహనీయుల విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించాలనే లక్ష్యం తో కొనసాగుతున్న జేఏసి కార్యక్రమాలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.11 వ రోజు దీక్షల్లో జేఏసీ సభ్యులు మాతంగి శంకర్,దుంద్ర రాజయ్య, కనకం రాములు,పాశం అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్లూరి శంకర్,మాజీ ఎపటసి కనకం కొమురయ్య,సంగుపట్ల మలేషం,పార్నంది జలపతి, కోయడ మురళి,ఖమ్మం కృష్ణ,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు అలువాల సంపత్, అనిల్,కొమ్ము సంపత్,తాళ్ల పల్లి నందకిషోర్,మేకల సునీల్,అవునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## అలరించిన విద్యార్థుల నృత్యాలు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ఆల్ ఫ్రెడ్ నోబెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో గురువారం ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శోభారాణి, ట్రినిటి స్కూల్స్ గ్రూప్స్ డైరెక్టర్ థామస్ లు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని వివరించారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పరిశీలించాలని, భవిష్యత్ లో మంచి ప్రయోజకులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. దీనికి ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆట పాటలు విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ మనోజ్ తో పాటు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళలకు పండ్ల పోషకాల పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో ఉద్యాన కళాశాల విద్యార్థులు ప్రారంభించిన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు గ్రామంలోని మహిళలకి వివిధ పండ్ల ద్వారా జాం మరియు స్క్వాష్ తయారీ పై కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలంలో పోషకాలు పుష్కలంగా ఉండే పండ్లు మరియు వాటి ద్వారా తయారు చేయబడిన పదార్థాలు సేవించడం వలన శరీరాన్ని నిరసించకుండా కాపాడుకోవచ్చని అన్నారు. అలాగే పండ్లు కొని నిల్వ చేయడానికి కష్టంగా ఉన్నప్పుడు వాటి ద్వారా జాం, స్క్వాష్ లాంటి పదార్థాలు తయారు చేసుకోవడం వల్ల పండ్లు వృధా కాకుండా ఉంటాయని, అలాగే మహిళలకి స్వయం ఉపాధి కలుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతునికి కాంగ్రెస్ నేత దాసరి శివ నివాళులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటపల్లి సమ్మయ్య బుధవారం రాత్రి మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నేత దాసరి శివ గురువారం భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమ్మయ్య తన చిన్ననాటి నుండే కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరించే వాడని, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడిని కోల్పోవడం తమకు తీరని లోటని దాసరి శివ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలువల శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశిష్ట మహిళ పురస్కారాల ప్రధానోత్సవం

**సూర్య-గోదావరిఖని:**
గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ కళాకారుల సతీమణులకు విశిష్ట మహిళ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు హాజరై మాట్లాడుతూ స్త్రీగా జన్మించడం స్త్రీకి శాపంగా పరిగణించబడిన ఆ రోజుల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళల హక్కుల కోసం పోరాడి, భారత రాజ్యాంగంలో నిబంధనలను రూపొందించడం ద్వారా నేడు సమాజంలో



మహిళలు పురుషులతో సమానంగా జీవనం సాగిస్తున్నారని వివరించారు. విద్య, ఉపాధి, సామాజిక, ఆర్థిక హక్కులు ఇలా అన్ని రంగాలకు మహిళలకు సమానత్వం కల్పించిన అంబేద్కర్ ఆశయ సాధనలో మహిళలు ముందుకు సాగాలని కోరారు. అనంతరం అతిధులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఉత్తమ కళాకారుల సతీమణులను విశిష్ట మహిళ పురస్కారాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు జీవన్ బాబు నిట్టూరి, గోదావరి కళా సంఘాల సమాఖ్య సలహాదారులు కాశిపాక రాజమౌళి, న్యాయ సలహాదారులు మేడ చక్రపాణి తదితరులతో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణిగుంట్ల సుశీల, వద్దేపల్లి సుజాత, దాముఖ సుశీల, సల్లం తిలక, సోగాల బుచ్చమ్మ, కాసిపాక రాజేశ్వరి, నూకల సావిత్రి, అట్ల రాజేశ్వరి, నాగుల కనక లక్ష్మి, గద్దల శైలజ, కారుపాకల మాధవి, తిప్పబత్తిని విజయ, బీరుక మల్లేశ్వరి, మాధురి, పద్మ, బోడకుంట వెంకటలక్ష్మి, ఠాగూర్ భవాని, ఆసాల రాధాబాయి, కాసర్ల రాజమ్మ కనకం సుమశ్రీ తదితరులు విశిష్ట మహిళా పురస్కారాలను అందుకున్నారు.

## సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీ క్లాసును రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ క్లాసును రద్దు చేయాలని గురువారం డైరెక్టర్ లు కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి, పా) ,ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్) ని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టీయూ) నాయకులు, ఆర్జీ-3 కాంట్రాక్టర్ లు వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రధానంగా ఇప్పటికీ ఆర్జీ-3 డివిజన్ లో 8 టెండర్ల కాలపరిమితి ముగిసిందని, పూర్తి అవుతున్న టెండర్లను యాజమాన్యం పిలవడం జరిగిందని, ఈ టెండర్ లలో పాల్గొనకుండా కాంట్రాక్టర్స్ కూడా నిరసన తెలియడం జరుగుతుందని తెలిపారు. దీని ఫలితంగా ఇప్పటికీ ఆర్జీ-3 లో చాలా మంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని తెలిపారు. కావున పెనాల్టీ సిస్టం ను రద్దు చేయాలని కోరారు. సమస్యను పరిష్కరిస్తామని డైరెక్టర్ లు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డి. బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, పి.రమేష్, జి.లింగయ్య, సంపత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం

**సూర్య మంథని**
భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి శతజయంతి ఉత్సవాలో బాగంగా మంథనిలో ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి తెలిపారు గురువారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడారు .అటల్ బిహారీ వాజపేయి శత జయంతి ఉత్సవ సందర్భంగా విద్యార్థి యువత ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు ఇందులో భాగంగానే మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు ఈ రక్తదాన శిబిరంలో వాజపేయి అభిమానులు యువకులు.. అన్ని వర్గాల ప్రజలు హాజరై రక్తదానం చేయాలని ఆయన కోరారు ఈనెల 31 లోగా విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి 9347590795, బోగోజు శ్రీనివాస్ 7396824016, సబ్బని సంతోష్, 7032469634, నార మల్ల కృష్ణ 9573900210, లను సంప్రదించాలని ఆయన సూచించారు. కళాశాలలో వ్యాచారచన ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తామని త్వరలోనే నిర్వహించబోయే కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వేల్పుల సత్యం పాల్గొన్నారు.



## ఎల్ వోసి చెక్కు అందజేత

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామం లో గురువారం రోజున ఎమ్మెల్యే విజయ రమణారావు తన స్వంత గ్రామం అయిన శివపల్లి గ్రామం లో పెద్దపల్లి కి చెందిన భూత్కూరి సత్తయ్య అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరగా సత్తయ్య ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుంచి రూపాయలు 2,00,000/- రెండు లక్షల రూపాయల ఎల్ వోసి చెక్కును సత్తయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయ రమణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్దే ధ్యేయంగా ముందుకు..

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
పెద్దపల్లి పట్టణంలోని 15వ వార్డు చందపల్లి లో %ఖఖీ×ణజ% నిధులు 35,60,000 రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును గురువారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చెయ్యడం జరుగుతుందనీ 15 అవార్డు ప్రజల సౌకర్యార్థం ఈరోజు %ఖఖీ×ణజ% నిధుల ద్వార 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడం జరిగిందని, అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోవడం జరిగిందనీ, దానికి లింక్ అయి ఉన్నటువంటి 500 మీటర్ల సీసీ రోడ్ అయిన బిటి రోడ్ అయిన సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందని, చందపల్లిలో దరిదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగింది అని ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు సీసీ రోడ్లు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతి లో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు .ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,వ్యవసాయ మార్కెట్ ఛైర్ పర్సన్ ఈర్ల స్వరూప ,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శివలింగం,అమ్మవారి విగ్రహాలు పునర్నిర్మించాలి

**సూర్య మంథని**



మంథని లో అష్ట లింగాలలో భాగమైన లైన్ గడ్డ శివలింగం, అమ్మవారి విగ్రహాలను పునర్ని ర్మాంచాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థాన భూములను సందర్శించారు. ఆలయ భూముల సర్వేనెంబర్ 1005 లోని 2.1 ఎకరాలు, 880 సర్వేనెంబర్ 8 గుంటల భూమి కబ్జా జరగకుండా సమగ్ర సర్వే జరిపించి హద్దులు నిర్మించాలని, అదేవిధంగా ధ్వంసమైన విగ్రహాలను తిరిగి నెలకొల్పాలని, వాటి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల బిజెపి ఇన్చార్జి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాగర్, సామల అశోక్, పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రావణ్, బిజెపి నాయకులు రాజయ్య, ఒజ్జల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాజీవ్ యువ వికాస్ పథకం నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని రామగిరి తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం యువతీ, యువకులకు ఉపాధి కల్పనలో నిరుద్యోగులకు బాసట అవుతుందని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం అమలుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి రామగిరి మండల నిరుద్యోగ యువతీ, యువకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని, దీని ద్వారా మూడు లక్షల వరకు ఆర్థిక సహాయం ఆయా వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుందని అన్నారు.

## సింగరేణి కారుణ్య ఉద్యోగం తండ్రి ఇచ్చిన వరం

**-ఉద్యోగం కాపాడుకోవడం మీ బాధ్యత -ఆర్జీ-3 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కారుణ్య ఉద్యోగం తండ్రి ఇచ్చిన వరం అని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. జిఎం కార్యాలయం నందు కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్వాలిడేషన్ అయినటువంటి 11 మంది మాజీ ఉద్యోగుల వారసులకు గురువారం ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డీజీఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, డివైపిఎం వంశీధర్, మాజీ ఉద్యోగుల వారసులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించిన మ్యాన జగదీష్

**- బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సన్మానం**

**సూర్య బోయినపల్లి**



మండలం లోని బూరుగు పల్లి గ్రామానికి చెందిన మ్యాన జగదీష్ కు బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్,బిజెపి జిల్లా నాయకులు దురిశెట్టి ఆంజనేయులు,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు కొలుపుల కార్తీక్,మండల నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడి జీవితాలకు మచ్చ తెచ్చుకో వద్దు

## - పెద్దపల్లి డిసిపి కరుణాకర్

**సూర్య పాలకుర్తి**

జీవితాలు అందరికీ విలువైనయని నేరాలకు పాల్పడి విలువైన జీవితాలకు మచ్చ తీసుకొచ్చు కోవద్దని పెద్దపెల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ యువకులకు సూచించారు. బసంత నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుక్కల గూడూరు గ్రామంలో గురువారం ఆయన కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన యువ కులను గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ పుట్టగానే ఎవరు నేరస్తులు కారని తమ వ్యవహార శైలితో తప్పులు చేస్తూ ఉంటా మని అన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా మరికొంత మంది అనాలోచిత నిర్ణయాలతో నేరాలకు పాల్పడుతుంటారని ఈ తప్పులు జీవితాంతం వేటాడుతుంటాయని డీసీపీ



కరుణాకర్ అభిప్రాయపడ్డారు. గ్రామాలలో జరిగే ప్రతి కదలికను గమనించాలని ఆలోచనతోనే అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సీసీ కెమెరాలు దర్యాప్తుకు మూడో కన్ను అని ఆయన అన్నారు. ముఖ్యమైన పలు కూడళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మిగిలిపోయిన అన్ని గ్రామాలలో కూడా త్వరలోనే సీసీ కెమెరాల ఏర్పాటు ఉంటుందని ఆయన అన్నారు. ఇదే సమావేశంలో ప్రసంగించిన ఏసీపి గజకృష్ణ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం కొన్ని గ్రామాలు సెన్సిటివ్ జాబితాలో ఉంటా యని అందులో కుక్కల గూడూరు ఒకటని అన్నారు. తాను గతంలో ఈ ప్రాంతంలో పనిచేసిన అనుభవంతో గ్రామాల కదలికలపై తమకు అవగాహన ఉందని అన్నారు. యువ కులు అగ్ని వీర్ వంటి అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని సన్మార్గంలో పయనించా లని అన్నారు. ఎలాంటి అనుమానిత సమాచారం ఉన్న తమ సృష్టికి తీసుకురావాలని ఏసీపీ గజ్జి కృష్ణ సూచించారు. పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ బసంత నగర్ ఎస్సై ఆర్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు కూడా పాల్గొన్నారు.సమావేశం అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారిని పోలీసులు సత్కరించారు.

# క్రిసెంట్ పాఠశాలలో డిజిటల్ విద్యా విధానంపై అవగాహన సదస్సు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు డిజిటల్ విద్యా విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రిసెంట్ పాఠశాలల సీఈఓ సయ్యద్ తహబిలాల్ మేనేజిం గ్ డైరెక్టర్ జమీరొద్దీన్ హాజరై వారు మాట్లాడు తూ ప్రస్తుత విద్యా విధానం లో మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా విద్యార్థులలో నైపుణ్యమును పెంచే విధంగా విద్యను మా పాఠశాలలో అందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నర్సరీ నుండి 5వ తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ విద్యా విధానం ప్రవేశపెడుతున్నామన్నారు. పదిసార్లు



చదివే దానికంటే ఒక్కసారి రాయడం మంచిది, పదిసార్లు రాయడం కంటే ఒకసారి చూసి నేర్చుకోవడం మంచిదనీ విద్యావేత్తలు అన్నట్లుగా దీనిని ఆదర్శంగా తీసుకొని ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నామన్నారు. దీని ద్వారా విద్యారు ధులలో విద్యా నేర్చుకునే విధానంలో ఆసక్తి నైపుణ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల, తల్లిదండ్రుల సందేహాలు నివృత్తి చేయడంతో పాటు వారి సలహాలు సూచనలు స్వీకరిం చారు.టీచర్స్‌కు డిజిటల్ క్లాస్సెస్ ట్రైనింగ్, పేరెంట్స్‌తో గురువారం నిర్వహించిన అవగా హన సదస్సు వచ్చే విద్యా సంవత్సరం మరింత సమర్ధవంతంగా డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు కు సహకారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి శ్రీ రాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ డిజిటల్ విద్యా విధానం అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ పాఠశాలల కరెస్పాండెం ట్ ఎస్ డబ్ల్యూ అయాజ్, సి ఈ ఓ తాహబిలాల్, మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్,జనరల్ ఇంచార్జి ఫర్జానా, బైరి రాజ వీరు,విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మెట్‌పల్లి సీఐ గా అనిల్ కుమార్

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వి.అనిల్ కుమార్‌ను నియమిస్తూ మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఇక్కడ పనిచేస్తున్న నిరంజన్ రెడ్డిని ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం

**సూర్య కోనరావుపేట**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మల్కపేటలో అంబేద్కర్ సంఘం నుండి గ్రామపంచాయతీ వరకు దప్పులతో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎస్సి వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర దేవదాస్ మాదిగ, మండలకార్యవర్గ సభ్యుడు ఎర్రోళ్ల చంద్రయ్య మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజయ్య మాదిగ, కర్రోల్ల మోహన్ మాదిగ, కన్నం అంజయ్య మాదిగ, కన్నం బాలరాజు మాదిగ, బొర్ర రాజయ్య మాదిగ, కర్రోళ్ల దేవరాజు మాదిగ, అంబేద్కర్ సంఘం మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు మొండిచేయి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి**

**సూర్య,ముస్తాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది.

రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం బడ్జెటా? (రూ.11,405 కోట్లు), ఇదెక్కడి సామాజిక న్యాయం.? ఎన్నికల కు ముందు బీసీలకు ఇచ్చిన హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మాటల గారడి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించడం లేదు. రాష్ట్రంలో దాదాపు 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో మొండిచేయి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మరోసారి అన్యాయం చేస్తుంది. ఎన్నికలకు ముందు సంవత్సరానికి బీసీలకు 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చేతల్లోకి వచ్చేసరికి విస్మరిస్తుంది. మొదటిసారి బడ్జెట్ లో బీసీలకు 3 శాతం కేటాయిచి, అందులో 2 శాతం నిధులను మాత్రమే కర్చుచేసింది, ఇప్పుడు రెండోసారి బడ్జెట్ లో 11,405 కోట్లు కేటాయించి బీసీ వర్గాలను మరోసారి మోసం చేస్తున్నది. బీసీ బిల్లును కేంద్రానికి పంపామని గొప్పలు చెప్పే సీఎం రేవంత్ రెడ్డి తమ చేతుల్లో ఉన్న బడ్జెట్ లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఎందుకు ప్రకటించడం లేదు.? ఇది బీసీలకు చేస్తున్న మోసం కాదా? కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని బీసీ మేధా వులు, విద్యావంతులు, బీసీ ప్రజలు గమనిస్తున్నారు. రానున్న రోజులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ ఉద్యమం మొదలవుతుందని అన్నారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మందాల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ సంజీవ్‌ల తండ్రి మందాల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో శుక్ర వారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.మండలంలో రెండు కేంద్రాల్లో బాలుర, బాలికల పాఠశాలల్లో మొత్తం 534 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయబోవుచున్నారు. 302 మంది బాలికలు 232 మంది పరీక్షలు రాస్తున్నారు.రెండు కేంద్రాలలో ఇద్దరు చీఫ్ సూపరిండింట్లు గా రవీందర్,మురలీదర్ రావు ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు గా,మరియు మొత్తం 29 మంది ఇన్విజిలేటరలుగా సిబ్బంది విధులు నిర్వహించబోతు న్నారు.విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ విద్యుత్ సౌకర్యం వాటర్ సదుపా యం అన్ని కల్పించడం జరిగింది. కావున ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు చక్కగా పరీక్ష వ్రాయలని సూచించారు.

## పిల్లల కదలికలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

**సూర్య-సుల్తానాబాద్**



పిల్లల కదలికలపై, అలవాట్ల పట్ల తల్లి దండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మద్రి శ్యామల అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ ఆదేశాల మేరకు గురువారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి వారు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని తెలిపారు. పిల్లలు మత్తు పదార్థాలకు బానిసగా మారి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పిల్లల రోజువారీ పనులపై దృష్టి సారిం చాలని అన్నారు.అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామస్తులతో పాటు ఉపాధి మహిళా కూలీలు పాల్గొన్నారు.

## యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోండి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతి యువకులు బాసట అవుతుందని జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ ఇరికి మహేష్ గురువారం రోజున ప్రకటనలో పేర్కొన్నారు ఈ పథకం అమలు కు సహకరించిన ఐటి పరిశ్రమల శాసన మంత్రి డి. శ్రీధర్ బాబు రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఇరికి మహేష్ మాటాడుతూ బీసీ , ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసుంది 04 లక్షల వరకు అర్థక సహాయం ఆయా కారోరేషన్ అమలు జరుగుతుంది జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని తెలియజేస్తూ, దరఖాస్తులు ఏపిల్ 06 నుంచి మే 31 వరకు పరిశీ లించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్ధి దారుల జాబితా ప్రకటించడం జరుగుతుంది.

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**సూర్య - సుల్తానాబాద్**



పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థుల కోసం మండలంలోని పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఏ. రాజయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వ హై స్కూల్, సెంట్ మేరీస్ హై స్కూల్, గర్రెపల్లి లోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా పరీక్షా కేంద్రాలలో 873 విద్యార్థులలో 489 బాలురు, 384 బాలికలు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యలాల తోపాటు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీఫ్ సూపరుంటెండెంట్, రత్నాకర్ రెడ్డి, రాధాస్వామి, పి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ అంజయ్య గౌడ్,ఆర్ సుదర్శన్,విజయ రావు, వెంకటేశ్వర్లు, శంకరయ్య లతోపాటు 49 మంది ఇన్విజి లెటరర్లుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

